www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

గురువారం | 3-4-2025 | సంపుటి: 14 | సంచిక: 336 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

RNI No.APTEL 2010/33408

ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును

చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503

## స్పీకర్ చర్యలు తీసుకోకున్నా చేతులు కట్టుకొని చూస్తుండాలా?: సుప్రీంకోర్టు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల కేసులో సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం కోర్టు ఆగ్రహం



## బందిపోట్లలా కాంగ్రెస్ సర్కారు తీరు!: కేసీఆర్

జేబులు నింపు కొనేందుకు సీఎం, మంత్రుల పోటీ: కేసీఆర్ ఫైర్





## పెరుగుతున్న అక్రమ సంబంధాలు

బలి అవుతున్న పసి పిల్లల ప్రాణాలు

సభ్యసమాజంలో అనైతిక క్రీడలకు అడ్డుకో లేని వ్యవస్థలు

- భార్య ప్లాన్ నుండి బ్రతికి బయట పడ్డ భర్త...
- కన్నబిడ్డలను కడతేర్చేంత లికామమా, మోహమా?
- విపరీతంగా పెరుగుతున్న వివాహేతర సంబంధాలు
- పచ్చని సంసారాల్లో పెనుభూతంగా అక్రమ బంధాలు
- అన్యం పుణ్యం ఎరుగని పసిపిల్లల హత్యలు
- రోజురోజుకు దిగజారిపోతున్న కుటుంబ వ్యవస్థ..
- దినదినం కనుమరుగవుతున్న సామాజిక విలువలు..
- పదవులు అధికార దాహంలో బిజిబిజిగా ప్రభుత్వాలు..
- ప్రతినిత్యం పతనమైపోతున్న మానవ సంబంధాలు..
- దుర్వినియోగంలో మహిళల రక్షణకై తెచ్చిన ప్రత్యేక చట్టాలు
- మహిళా కమిషన్, భరోసా కేంద్రాలు, సఖీ, స్వచ్ఛంద సంస్థలు
- షీ టీమ్ లు, స్పెషల్ ఉమెన్ ప్రొటెక్షన్ చట్టాలు, సెక్షన్లు



హైదరాబాద్ , ప్రజాజ్వాల ప్రత్యేక ప్రతినిధి

నేరం ఏదైనా కావచ్చు.. కట్ చేస్తే కారణం అక్రమ సంబంధం.. ప్రియుడి మోజులో.. ప్రియురాలి కోసం.. యుక్త వయస్సులో ఉన్నవారే కాదు.. నాలుగు పదుల వయస్సులు ముగ్గురు నలుగు పిల్లలున్నవారు సైతం వివాహేతర సంబంధాలతో పచ్చని కాపురాలు కూల్చేసుకుంటున్న దారుణాలు విపరీతంగా పెరిగిపోయాయి. భార్య పై అనుమానంతో భార్యను ముక్కలు ముక్కలు నరికి కుక్కర్లో ఉడికించి

(మిగతా 2వ పేజీలో)



## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ

విద్యార్థులను చితకబాదిన పోలీసులు



## తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత

::: క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

## రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

మా రాష్ట్రంలో ఆమోదించిన బిసి బిల్లును ఆమోదించండి

గుజరాత్‌లో అమలుచేయాలని మేం కోరడం లేదు

మా డిమాండ్‌కు మీరు మోకాలడ్డవద్దు.. బిసి ధర్నాలో సిఎం రేవంత్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 2 : బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన

(మిగతా 2వ పేజీలో)



## లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

చట్ట సవరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

లేకుంటే పార్లమెంట్ స్థలం కూడావక్ఫ్‌దే అంటారు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్2 : వక్ఫ్ చట్టంపై వాడీవేడీ చర్చ జరిగింది. లోక్‌సభలో బిల్లుపై పలువురు ఎంపిలు తమ అభిప్రాయాలను తెలియచేశారు. వక్ఫ్ చట్ట సవరణ జరగకుంటే...పార్లమెంట్ భవనం కూడా దాని కిందకు వచ్చేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే

(మిగతా 2వ పేజీలో)

# పెరుగుతున్న అక్రమ సంబంధాలు

ఆనవాలు లేకుండా చేసిన ఓ భర్త ఉదంతం సంచలనం రేపితే.. ప్రియుడి మోజులో భర్తను కడతేర్చిన కసాయి భార్యలకు సంబంధించిన దారుణాలు రోజురోజుకు కుటుంబ వ్యవస్థలను దిగజార్చుతున్నాయి. సమాజంలో కొన్ని విలువలతో కూడిన జనజీవనం కొనసాగే రోజులు దినదినం కనుమరుగైపోతున్నాయి. మెరుగైన సమాజం కోసం మేధావి వర్గాలు చైతన్యం కల్పిస్తుంటే.. అంతకు రెట్టింపుగా అనైతిక వర్గాల ఉచ్చులో పడి అమాయకులు ఎందరో పచ్చని కాపురాలను బుగ్గిచేసుకుంటున్నారు. అంతే కాకుండా అన్యం పుణ్యం ఎరుగని ముక్కుపచ్చలారని పసికూనల పాలిట యమపాశాలుగా మారుతున్నారు. పూర్వం ఎన్నో వివక్షలకు గురైతున్న మహిళల కోసమని స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రత్యేక చట్టాలు దుర్వినియోగమవుతున్నాయి. మహిళాకమిషన్, కుటుంబ భరోసా కేంద్రాలు, సఖీ , స్వచ్ఛంద సంస్థలు, షీటీమ్ లు, స్పెషల్ ఉమెన్ ప్రొటెక్షన్ చట్టాలు ఎన్ని వచ్చినా సభ్య సమాజంలో అనైతిక క్రీడలకు ఆపలేకపోతున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వాలు నాయకులు కూడా సమాజం కోసం ఆలోచించడం పక్కన పెట్టేశాయి. పరిపాలన వ్యవస్థలు పెట్టుబడి రాబడి వ్యవస్థలుగా మారిపోయాయి. అంతే కానీ మెరుగైన సమాజం కోసం ప్రభుత్వాలు ఆలోచించే తీరికలో లేకుండా పోవడం, పదవులు, అధికార దాహంలో ప్రస్తుత నాయకత్వాలు కొనసాగుతుండటంతో సభ్య సమాజంలో అనైతికత పెచ్చుమీరిపోతుంది. సమాజంలో సామాజిక విలువలను పరిరక్షించేవిధంగా ప్రభుత్వాలు, మేధావి వర్గాలు కృషి చేయడంలో విఫలమైతున్నాయి.

### ప్రియుడితో కలిసి ఉండాలని ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి చంపిన 45ఏళ్ల తల్లి

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్‌లో ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపిన తల్లి ఘటనలో సంచలన విషయాలు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేశాయి. వివాహేతర సంబంధం కారణంగా పిల్లలని చంపేయాలని పథకం రంచించిన కసాయి తల్లి రజిత(45) ఘటన సమాజంలో దిగజారిపోతున్న సామాజిక విలువలకు నిదర్శనంగా చెప్పవచ్చు.

### విచారణలో బయటపడ్డ రజిత బాగోతం

అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు చేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లి అసలు నిందితురాలు అని గుర్తించారు. పెరుగు అన్నంలో విషంపెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు.వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె పథకం వేసింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం



రజిత పదవ తరగతి గెట్ టుగెదర్ (పూర్వవిద్యార్థులసమ్మేళనం..)కు వెళ్లింది. అక్కడ ఓ పాతస్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని పతకం చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిన రజిత కన్నబిడ్డలను కడతేర్చింది.

### భార్య ప్లాన్ నుండి బ్రతికి బయట పడ్డ భర్త...

గెట్ టు గెదర్ తో టచ్ లోకి వచ్చిన మాజీ ప్రియుడి మైకంలో పడిన రజిత రచించిన మర్డర్ ప్లాన్ నుంచి ఆమె భర్త బతికి బయటపడ్డాడు. ఆ రాత్రి పెరుగు అన్నం తినకపోవంతో ఆమె భర్తకు ప్రాణహాని తప్పింది. ఈ నెల 27న రాత్రి భోజనం చేసేటప్పుడు పెరుగులో విషపదార్థం కలిపిన రజిత ప్లాన్ బెడిసి కొట్టింది. పెరుగు అన్నం తినకుండా.. వాటర్ ట్యాంక్ తీసుకొని కాలనీలో వాటర్ సప్లైకి వెళ్లిపోయాడు భర్త చెన్నయ్య. తర్వాత పిల్లలకు పెరుగన్నం పెట్టింది నిందితురాలు రజిత. అర్ధరాత్రి రెండు గంటలకు చెన్నయ్య ఇంటికి వచ్చేసరికి విగతజీవులుగా ముగ్గురు పిల్లలు సాయికృష్ణ(12), మధు ప్రియ(10), గౌతమ్ (08)పడి ఉన్నారు. కడుపు నొప్పిగా ఉందని భార్య రజిత చెప్పడంతో భర్త చెన్నయ్య ఆస్పత్రిలో చేర్పించాడు. మొదట భర్త చెన్నయ్యపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు తమదైన శైలీ విచారణలో రజిత బాగోతం బయటపడేసరికి కంగు తిన్నారు. రజిత టెన్త్ క్లాస్ ప్రియుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రియుడి మోజులో పడిన నాలుగు పదుల వయ్యస్సులో గల మహిళ ఇంత దారుణానికి ఒడిగట్టడం సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసింది. ఇటీవల ఇలాంటి వివాహేతర సంబంధాలతో కన్నబిడ్డలను, కట్టుకున్న భర్తలను కడతేర్చుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్ర

హైదరాబాద్: వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగు తాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే ముమ్మందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఏసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# బందిపోట్లలా కాంగ్రెస్ సర్కారు తీరు!: కేసీఆర్

## జేబులు నింపు కొనేందుకు సీఎం, మంత్రుల పోటీ: కేసీఆర్ ఫైర్

హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరు బందిపోట్లను తలపిస్తోందని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. వందలాది బుల్డో జర్లను రంగంలోకి దించి యూనివర్సిటీ భూమిలో విధ్వంసానికి పాల్పడటం రేవంత్ మనస్తత్వానికి అద్దంపడుతోందని విమర్శించారు. ఇతర అంశాల్లోనూ రేవంత్ దూకుడు ఇదే తరహాలో ఉండటాన్ని ప్రజలు తప్పు పడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం దిశగా వేగంగా పయనిస్తోందని, దానిని ఎవరూ రక్షించలేరని కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని తెలుసుకునే సీఎంతోపాటు మంత్రులు వీలైనంత త్వరగా సొంత జేబులు నింపుకొనేందుకు పోటీ పడుతున్నారని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని చెప్పారు. బుధవారం ఎర్రవల్లి నివాసంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు, దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి సహా 20కిపైగా మంది ముఖ్య నాయకులు పాల్గొన్నట్టు వెల్లడించాయి.

# స్పీకర్ చర్యలు తీసుకోకున్నా చేతులు కట్టుకొని చూస్తుండాలా?: సుప్రీం

న్యూఢిల్లీ: 'ఓ పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాల్సిన స్పీకర్ చర్యలు తీసుకోకపోతే మేం (కోర్టులు) చేతులు కట్టుకొని కూర్చోవాలా?' అంటూ సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు తమ ముందుకు వచ్చే దాకా పార్టీ మారిన ఎమ్మె ల్యేలకు స్పీకర్ ఎందుకు నోటీ సులు జారీ చేయలేదని ప్రశ్నించింది. తొలి నోటీసు ఇచ్చేందుకు స్పీకర్‌కు 11 నెలలు ఎందుకు పట్టిందని నిలదీసింది. 'ఒకవేళ కేసు మా ముందుకు రాకపోయి ఉండి ఉంటే మీరు (స్పీకర్) నాలుగేళ్లు కాలయాపన చేసేవాళ్లేమో?' అంటూ చురకలు అంటించింది. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌లపై ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్ దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ)తోపాటు మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాందీలపై దాఖలైన రిట్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మసీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఎస్ఎల్పీపై సీనియర్ న్యాయవాది ఆర్యమా సుందరం, రిట్ పిటిషన్‌పై దామ శేషాద్రి నాయుడు, పి.మోహిత్‌రావు వాదనలు వినిపించగా స్పీకర్ కార్యాలయం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, అభిషేక్ మనుసింఘ్వీ వాదించారు.

### స్పీకర్ స్వతంత్రుడు...

తొలుత ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ 'స్పీకర్ స్వతంత్రుడు, కోర్టులు ఆదేశాలు ఇవ్వజాలదు. స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తర్వాతే న్యాయ సమీక్షకు అవకాశం ఉంటుంది. సుప్రీంకోర్టుకు హైకోర్టులపై నియంత్రణ అధికారం లేదు. స్పీకర్ తన విధానాలకు స్వతంత్రుడు. కాబట్టి కోర్టు ఆదేశాలు ఇవ్వజాలదు' అని పేర్కొన్నారు. ఈ వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. ఇది రాజ్యాంగ తీర్పులకు వ్యతిరేకమని వ్యాఖ్యానించింది. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని తాము స్పీకర్‌కు చెప్పలేమా? అంటూ ముకుల్ రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. 'మేం అలా చేయకపోతే రాజ్యాంగ నిబంధనలను నిరాశ పరిచినవారమవుతాం. 2, 3, 4 ఏళ్లు నిర్ణయం తీసుకోకపోయినా ఆర్టికల్ 226 కింద ఆదేశాలు జారీ చేయడానికి కోర్టుకు అధికారం లేదని మీరెలా అంటారు?' అని ధర్మాసనం ప్రశ్నించింది. అనర్హత పిటిషన్లను నిర్దిష్ట కాలపరిమితిలో నిర్ణయించాలని తాము స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై రోహత్గీ స్పందిస్తూ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే హైకోర్టులో పిటిషనర్లు పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు వేస్తూ వచ్చారని.. కనీసం స్పీకర్‌కు ఫిర్యాదును పరిశీలించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు వేశారని తెలిపారు. ముకుల్ రోహత్గీ వాదనలపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'న్యాయస్థానాలు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయి. 11 నెలలుగా స్పీకర్ ఫిరాయింపులపై స్పందించలేదు. మేం జోక్యం చేసుకున్న తర్వాతే కదా వాళ్లకు మీరు నోటీసులు ఇచ్చింది. మేం స్పందించకపోతే ఇలాగే మరో నాలుగేళ్లు వేచి చూసేవాళ్లేమో?, స్పీకర్ జోక్యం చేసుకోకుంటే మేం ఇలాగే చేతులు కట్టుకొని కూర్చోవాలా? ఇది ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచనట్లే. రాజ్యాంగ సంరక్షకుడిగా వ్యవహరించాల్సిన బాధ్యత మాపై ఉంది. 'సింగిల్ బెంచ్ కేవలం స్పీకర్‌ను నాలుగు వారాల్లో షెడ్యూల్‌ను నిర్ణయించాలని మాత్రమే అడిగింది. అలాంటప్పుడు అందులో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి కారణం లేదు. కానీ రాజ్యంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీంకోర్టు ఆదేశాలు, అభ్యర్థనలను రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి అయినా పాటించనప్పుడు.. వారిపై చర్యలు తీసుకొనే అధికారం ఉంటుంది. మా నిర్ణయాన్ని స్పీకర్‌కు అభ్యర్థన రూపంలో తెలియపరుస్తాం. అప్పటికీ స్పీకర్ స్పందించకపోతే ఆర్టికల్ 142 ప్రకారం మా అధికారాలు ఉపయోగించి చర్యలకు ఉపక్రమిస్తాం. గతంలో మాకున్న అధికారాలతో ఓ స్పీకర్‌ను కోర్టుకు పిలిపించిన విషయాన్ని మర్చిపోవద్దు' అంటూ ధర్మాసనం గుర్తుచేసింది. ముకుల్ రోహత్గీ వాదనల అనంతరం స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మనుసింఘ్వీ, ఎమ్మెల్యేల తరఫున రవిశంకర్ జంధ్యాల, ఎమెల్యేల తరఫున గౌరవ్ అగర్వాల్‌లు వాదనలను వినిపించారు. స్పీకర్, స్పీకర్ కార్యదర్శి తరఫున ముగ్గురు వాదనలను వినిపిస్తారా? ఏం చెప్పినా ఒకటే కదా మీ అందరూ చెప్పేది అంటూ జస్టిస్ గవాయి వారిని ఉద్దేశించి వ్యంగ్రాస్త్రాలు సంధించారు.

### సీఎం రేవంత్‌పై సుప్రీం ఆగ్రహం

ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో 'రాష్ట్రంలో ఉపఎన్నికలు రావు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను విచారణ సందర్భంగా బీఆర్ఎస్ తరఫు న్యాయవాది ఆర్యమా సుందరం సుప్రీం ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డిపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'స్పీకర్ సమక్షంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌ను అపహస్యం చేసినట్లే' అని ధర్మాసనం మండిపడింది. అయితే తాను సీఎం తరఫున వాదనలను వినిపించట్లేదని.. అందువల్ల ఆ వ్యాఖ్యల గురించి వివరించలేకపోతున్నానని ముకుల్ రోహత్గీ బదులిచ్చారు. దీనిపై జస్టిస్ గవాయ్ స్పందిస్తూ గతంలో అదే సీఎం తరఫున ఒక కేసులో హాజరైన విషయం మర్చిపోవద్దంటూ గుర్తుచేశారు. 'రాజకీయ నాయకులు అసెంబ్లీలో ఏదైనా చెప్పినప్పుడు దానికి కొంత పవిత్రత ఉంటుంది, ప్రజలు ఆ మాటలను విశ్వసిస్తారు. మేము కోర్టు ధిక్కారణ నోటీసులు జారీ చేయడంలో నెమ్మదిగా ఉండొచ్చు.. కానీ శక్తిలేనివారమైతే కాదు. కాబట్టి ఇకపై ఇటువంటి వ్యాఖ్యలను పునరావృతం చేయొద్దని సీఎంకు చెప్పి హెచ్చరించండి' అని ధర్మాసనం రోహత్గీకి సూచించింది. అనంతరం ఈ కేసును గురువారానికి వాయిదా వేసింది. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించనున్నారు. అనంతరం ఆర్యమా సుందరం రోహత్గీ, సింఘ్వీల వాదనలపై రిప్లై ఇవ్వనున్నారు.

# ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

## విద్యార్థులను చితకబాదిన పోలీసులు

హైదరాబాద్: హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

# లోక్‌సభలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకుని రాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు. వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతిచ్చేవారు, వ్యతిరేకించే వారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్‌కతాలో మార్చ్ జరిగింది. ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు.

# రాహుల్ ఆదేశాల మేరకు బిసి కులగణన

నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అందుకే కుటగణన చేపట్టామని అన్నారు. బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇళ్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడిందని సిఎం రేవంత్ అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు– 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విహెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

# సంపాదకీయం

ప్రజాజ్వాల
3
గురువారం 03 ఏప్రిల్ 2025

## దక్షిణాదిన బీజేపీ విస్తరణ ఎలా సాధ్యం?

హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో ఒక స్తబ్దత ఏర్పడింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు చాలా యాంత్రికంగా జరుగుతున్నాయి. మీడియా గ్యాలరీలు దాదాపు ఖాళీగా ఉండగా, ఉభయ సభల్లో కూడా సీట్లు చాలా...హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో ఒక స్తబ్దత ఏర్పడింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు చాలా యాంత్రికంగా జరుగుతున్నాయి. మీడియా గ్యాలరీలు దాదాపు ఖాళీగా ఉండగా, ఉభయ సభల్లో కూడా సీట్లు చాలా సందర్భాల్లో ఖాళీగా కనపడుతున్నాయి. సభ్యులు మొక్కుబడిగా చర్చల్లో పాల్గొంటున్నారు. రకరకాల అంశాలపై ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడం, అడపాదడపా సభలు వాయిదాపడడం కూడా పెద్దగా వార్తల్లోకి ఎక్కడం లేదు. ప్రతిపక్షాలు బలహీనమైతే పార్లమెంట్ ఎలా నడుస్తుందో చెప్పేందుకు ప్రస్తుత సమావేశాలే నిదర్శనం. 'పార్లమెంట్‌లో రాజకీయాలే జరగడం లేదు. మమ్మల్ని కూడా రాజకీయాలపై దృష్టి కేంద్రీకరించకుండా రాష్ట్ర సమస్యల గురించి పట్టించుకోవాలని మా నాయకుడు చంద్రబాబునాయుడు కోరారు' అని తెలుగుదేశం నేత ఒకరు చెప్పారు. మోదీకి కూడా పార్లమెంట్ సమావేశాలపై పెద్దగా ఆసక్తి ఉన్నట్లు కనపడడం లేదు. తన భావి అజెండాను ఎలా వేగంగా పూర్తి చేయాలా అన్న ఆలోచనతోనే ఆయన ఉన్నారు.పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగానే మధ్యలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాగపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ కేంద్రకార్యాలయానికి వెళ్లడం రాజకీయ పరిశీలకుల దృష్టిని ఆకర్షించింది. మోదీ సంఘ్ కార్యాలయానికి వెళ్లడం, సంఘ్ వ్యవస్థాపకులు హెగ్డేవార్, గోల్వాల్కర్‌లకు నివాళులు అర్పించడం ఒక కీలక సంకేతంగా భావించవచ్చు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాగపూర్‌లోని సంఘ్ కార్యాలయానికి, దేశ రాజధానిలోని ప్రధానమంత్రి కార్యాలయానికి మధ్య గతంలో ఎన్నడూ లేనంతగా సయోధ్య ఏర్పడిందనడంలో సందేహం లేదు. గతంలో వాజపేయి హయాంలో కూడా నాగపూర్‌కు, ఢిల్లీకి మధ్య సయోధ్య ఏర్పర్చేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ అవి అంతగా సఫలీకృతం కాలేదు. ఈ విషయం నాడు ఉప ప్రధానిగా ఉన్న లాల్ కృష్ణ ఆడ్వాణీ స్వయంగా అంగీకరించారు. 'సంఘ్ సోదర కూటమిలో తమ స్వంత సైద్ధాంతిక మిత్రపక్షాల ఆందోళనను, అభిప్రాయాలను సరైన విధంగా పట్టించుకోలేకపోయామని, వారు ప్రధానంగా మాకు మద్దతునిస్తున్నందువల్ల ఎలాగూ మాతోనే కలిసి ఉంటారులే అన్న ఆత్మవిశ్వాసంతో ఉండిపోయామని, అదే తమ ఓటమికి ఒక కారణమైందని' ఆడ్వాణీ తన ఆత్మకథలో రాసుకున్నారు. సంఘ్‌తో నిత్యసంబంధాలు ఏర్పర్చుకోవడం, సిద్ధాంతానికీ, ఆచరణకూ మధ్య ఐక్యత సాధించేందుకు ప్రయత్నించడం వల్లే మోదీ విజయవంతం కాగలుగుతున్నారని చెప్పక తప్పదు. సిద్ధాంతానికీ ఆచరణకు మధ్య ఐక్యత సాధించడంలో విఫలమైనందువల్లే ఈ దేశంలో వామపక్షాలతో సహా అనేక రాజకీయ పార్టీలు విఫలమవుతున్నాయి.

నిజానికి మోదీ సంధి దశలో ఉన్నారు. వచ్చే సెప్టెంబర్ నాటికి ఆయనకు 75 ఏళ్లు పూర్తవుతాయి. అయితే సంఘ్ లోను, కొందరు బీజేపీ పెద్దల విషయంలోనూ అనుసరించిన నిబంధన మోదీకి వర్తించదని ఇప్పటికే స్పష్టమైంది. అందుకు కారణం మోదీ ప్రధానిగా మరి కొన్నేళ్లు కొనసాగాల్సిన అవశ్యకతను సంఘ్, సంఘ్ ప్రాధాన్యతను మోదీ ఇప్పటికే గుర్తించినట్లు కనిపిస్తోంది. ప్రతి రోజూ దేశ వ్యాప్తంగా 83,129 శాఖలను నిర్వహిస్తున్నామని, వారానికి లక్షా 15వేలకు పైగా మిలన్‌లు జరుగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తరించడంపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించామని ఇటీవల జరిగిన సంఘ్ సర్వప్రతినిధి సభ తర్వాత సహ్ కార్యవాహ్ ముకుంద్ మీడియాకు తెలిపారు. ఆసక్తికరమైన విషయం ఏమంటే ప్రతి ఏడాదీ లక్షలమంది యువకులు సంఘ్‌లో చేరుతున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఇటీవల జరిగిన 4,415 ప్రారంభ శిక్షణా శిబిరాల్లో 2,22,962 మంది హాజర్యయారని, వీరిలో 1,63,000ల మంది 14%-%25 సంవత్సరాల వయసు మధ్య ఉన్నవారేనని ఆయన చెప్పారు. ఇంతటి కీలక ప్రభావం ఉన్న సంఘ్ బీజేపీకి అండగా ఉండడమే ఆ పార్టీకి బలం అని మోదీకి తెలుసు. గత సార్వత్రక ఎన్నికల్లో బీజేపీకి కేవలం 240 సీట్లు మాత్రమే లభించిన తర్వాత మహారాష్ట్ర, హరియాణాలో సంఘ్ బలంగా పనిచేసి మళ్లీ మోదీ నిలదొక్కుకునేందుకు కావల్సిన బలాన్ని అందించిందని బీజేపీ నేతలే చెబుతున్నారు.అందువల్ల మోదీ అసంపూర్తిగా ఉన్న తన అజెండాను అమలు చేసేందుకు ఆయనకు సంఘ్ బలం తప్పనిసరి. ఈ క్రమంలో ఆయన సంఘ్ అజెండాను కూడా పూర్తి చేయవలిసి ఉంటుంది. అనుకున్న విధంగా వక్ఫ్ బిల్లు ఆమోదానికి ఆయన రంగం సిద్ధం చేశారు. జమిలి ఎన్నికలకు కూడా ఆయన రాజకీయ పార్టీలను మానసికంగా సిద్ధం చేస్తున్నారు. రానున్న ఏడాది కాలంలో బిహార్, అస్సాం, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలు జరుగనున్నాయి. వీటిలో మెజారిటీ రాష్ట్రాల్లో గెలవడం బీజేపీకి ఒక అగ్నిపరీక్ష లాంటిది. ముఖ్యంగా దక్షిణాదిన బీజేపీ విస్తరించడం అంత సులభం కాదు.అయితే కేవలం సంఘ్ అండదండలు ఉన్నంత మాత్రాన బీజేపీ విజయాలు సాధించగలుగుతుందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. నిజానికి సంఘ్ బలంగా ఉండడం వేరు, బీజేపీ బలంగా ఉండడం వేరు అన్న విషయం రెండు సంస్థలకూ తెలియనిది కాదు సంఘ్ అత్యంత బలంగా ఉన్న కర్ణాటకను ఒకప్పుడు బీజేపీ దక్షిణాది ద్వారంగా ఆ పార్టీ నేతలు అభివర్ణించారు. కాని క్రమంగా ఆ ద్వారం మూసుకుపోతున్నట్లు కనపడుతోంది. దేశమంతటా హిందూత్వ ప్రయోగం విజయవంతం అవుతున్నట్లు కనపడుతున్నప్పటికీ కర్ణాటకలో మాత్రం ఈ ప్రయోగం లింగాయత్‌ల అదుపులో ఉన్నట్లు స్పష్టమవుతోంది. అక్కడ పార్టీలో ఉన్న అంతర్గత పోరాటాన్ని అధిష్ఠానం అరికట్టలేకపోతోంది. నేతలు ఒకరిపై మరొకరు మీడియాకెక్కుతున్నారు. యడ్యూరప్పను, ఆయన కుమారుడు విజయేంద్రను మచ్చిక చేసుకునేందుకు ఇటీవల బలమైన ఎమ్మెల్యేను బసనగౌడ పాటిల్ యత్నాల్‌ను పార్టీ నుంచే బహిష్కరించారు. బీజేపీకి కర్ణాటకలో భవిష్యత్ లేదని త్వరలో ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తానని యత్నాల్ ప్రకటించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యను అప్రతిష్ఠపాలు చేసేందుకు ముడా కుంభకోణాన్ని లేవనెత్తి, ఈడీని ప్రయోగించినా బీజేపీ విజయవంతం కాలేకపోయింది. విచిత్రమేమంటే సంఘ్ హేమాహేమీలు దత్తాత్రేయ హొసబలె, సిఆర్ ముకుంద్, ప్రస్తుతం జాతీయ స్థాయిలో సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా ఉన్న సంతోష్, హెచ్‌వి శేషాద్రి, పద్మనాభాచార్య తదితరులు ఆ రాష్ట్రానికి చెందినవారే. ఒకప్పటి సర్ సంఘ్ చాలక్ సుదర్శన్ కూడా మైసూరుకు చెందినవారే. నిజానికి మహారాష్ట్ర తర్వాత అత్యధిక సంఖ్యలో అగ్రశ్రేణి సంఘ్ నేతలు కర్ణాటక నుంచే వచ్చారు.

**-ఎడిటర్**

## త్వరలోనే భారత్‌కు వస్తా

నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలోనే తన తండ్రి పుట్టిన భారత్ దేశాన్ని సందర్శించనున్నట్టు ప్రకటించారు. అక్కడి ప్రజలతో ఆమె తన అంతరిక్ష అనుభవాలు పంచుకుంటానని తెలిపారు.అంతరిక్షం నుంచి చూస్తే భారత్ అద్భుతంగా ఉందని నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ చెప్పారు. త్వరలో తన తండ్రి పుట్టిన భారత్‌కు వెళ్లి అక్కడి ప్రజలతో తన అంతరిక్ష అనుభవాలు పంచుకుంటానని తెలిపారు. తాజాగా ఆమె విల్మోర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. అంతరిక్ష కేంద్రం నుంచి భారత్ ఎలా కనిపిస్తోంది? అని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆమె.. "అద్భుతంగా ఉంది. హిమాలయాల పైనుంచి మేం వెళ్లిన ప్రతిసారి విల్మోర్ ఫొటోలు తీశారు. ఆ పర్వతాలు అత్యద్భుతం. నా తండ్రి జన్మించిన దేశం వెళతాను. అక్కడి ప్రజలతో మమేకం అవుతాను. త్వరలో చేపట్టే యాక్సియమ్ మిషన్‌లో భారతీయుడు శుభాంశు భాగస్వామి కావడం అద్భుతంగా అనిపిస్తోంది. అతన్ని ఏదో సమయంలో కలుస్తాను. మా అంతరిక్ష అనుభవాలు అందరితో పంచుకుంటాం" అని విలియమ్స్ చెప్పారు. గుజరాత్‌కు చెందిన సునీతా విలియమ్స్ తండ్రి దీపక్ పాండ్యా.. 1958లో మెడిసిన్‌లో రెసిడెన్సీ శిక్షణకు, ఇంటర్న్‌షిప్ కోసం అమెరికాలోని ఓహియోకు వెళ్లారు. సునీతా విలియమ్స్ అక్కడే జన్మించారు.

## మయన్మార్ భూకంప మృతుల్లో 1,600 మంది చిన్నారులే



మయన్మార్ భూకంపం 3,700 మంది మరణానికి దారితీర్చింది. 1,600 మంది చిన్నారులు మృతి చెందగా, భూప్రకోపంతో విధ్వంసాన్ని చవిచూసిన మయన్మార్‌లో బాల్యం ప్రమాదంలో పడిందని ఐక్య రాజ్య సమితి(ఐరాస) అనుబంధ సంస్థ అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి(యునిసెఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. మార్చి 28 నాటి భూకంపం.. తదనంతర ప్రకంపనలతో జరిగిన విధ్వంసంలో మరణాల సంఖ్య 3,756కు చేరగా.. మృతుల్లో 1,600 మందికి పైగా బాలలు ఉన్నారని యునిసెఫ్ తెలిపింది. మరో 3,400 మంది చిన్నారులు గాయాలపాలైనట్లు పేర్కొంది. "మయన్మార్ బాలలు ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. గత ఏడాది నుంచి విపత్తులు బాలల పాలిట శాపంగా మారాయి. గత ఏడాది వచ్చిన యాగీ తుఫాను, ఆ తర్వాత థాయ్‌లాండ్, వియత్నాం వరదలతో మయన్మార్ అతలాకుతలమైంది. అంతర్యుద్ధం కూడా బాల్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మయన్మార్‌లో చిన్నారులను కాపాడాల్సిన అవసరం అంతర్జాతీయ సమాజంపై ఉంది" అని యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేథరిన్ అన్నారు.భూకంప ప్రభావిత మాండలే, సికాయ్ తదితర ప్రాంతాల్లో ప్రజలు రోడ్లపక్కన ఫుట్‌పాత్‌లపై, పార్కుల్లో తాత్కాలిక గుడారాలు వేసుకుని, నివసిస్తున్నారు. అయితే.. తాగునీరు, ఆహారం, ఔషధాలు అందక ఇక్కట్లపాలవుతున్నారు. నిత్యావసరాల ధరలకు రెక్కలు రావడంతో.. చిన్నారుల ఆకలి తీర్చేందుకు ఒక కోడిగుడ్డు కూడా కొనలేని దుస్థితి నెలకొందని వాపోతున్నారు. వివిధ దేశాలు పంపుతున్న సాయం తమకు అందడం లేదని పేర్కొంటున్నారు. చాలా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా లేక.. రాత్రిళ్లు ప్రజలు పాముకాట్లకు గురవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సికిన్ నగరంలో ఆరుగురు పాముకాట్ల బారిన పడ్డారు. కాగా.. మాండలే, సికాయ్ ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం 4.7 తీవ్రతతో మరోమారు భూకంపం సంభవించింది. మరోవైపు, అల్పపీడనం తీరాన్ని తాకడంతో.. మయన్మార్‌లో వర్షాలు కురుస్తున్నాయి.భూకంపంతో ఓబో జైలు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే..! ఈ ఘటనలో చాలా మంది ఖైదీలు చనిపోయి ఉంటారని వార్తలు వచ్చినా.. నలుగురు మృతిచెందారని మిలటరీ సర్కారు మంగళవారం ప్రకటించింది. అయితే.. మాండలేతోపాటు మిగతా జైళ్లలో రాజకీయ ఖైదీల పరిస్థితి ఏమిటని ప్రభుత్వ మాజీ అధినేత అంగ్‌సాన్ సూకీ ప్రశ్నించారు. మరోవైపు, అస్త్రాలు లేకుండా యుద్ధం చేస్తున్నట్లుగా పరిస్థితి ఉందని సహాయక బృందాలు వాపోతున్నాయి. థర్మల్ ఇమేజింగ్, థర్మల్ డిటెక్షన్ కెమెరాలు, రాడార్లు, డ్రోన్లు లేకుండానే శిథిలాల కింద అన్వేషణను కొనసాగిస్తున్నట్లు తెలిపాయి. దీంతో సహాయక చర్యలు మందకొడిగా సాగుతున్నాయని, మిలటరీ సర్కారు ఆంక్షలు కూడా ఇబ్బందికరంగా మారాయని పేర్కొన్నాయి. కనీసం శిథిలాల్లో ఎవరి జాడనైనా కనిపెడితే.. వారికి ఆక్సిజన్ అందజేసే వెసులుబాటు కూడా లేదని వివరించాయి.భూకంపం నేపథ్యంలో బౌద్ధుల కొత్త సంవత్సర(తింగ్‌యాన్) వేడుకలను రద్దు చేస్తున్నట్లు మయన్మార్‌లోని మిలటరీ కౌన్సిల్ ఉత్తర్వులు జారీ చేసింది. నిజానికి ఏటా వారం రోజులపాటు నూతన సంవత్సర వేడుకలు జరుగుతాయి. ఈనెల 17న తింగ్‌యాన్ ఉండగా.. 13 నుంచి 16వ తేదీ వరకు వసంతోత్సవాలు, ఇతర వేడుకలను షెడ్యూల్ చేశారు. సర్కారు తాజా నిర్ణయంతో ఈ వేడుకలు రద్దయ్యాయి.మయన్మార్ భూకంపం సృష్టించిన వి?ధ్వంసానికి సంబంధించి కార్టోశాట్-3 ఉపగ్రహం తీసిన ఫొటోలను ఇస్రో తాజాగా విడుదల చేసింది. భూకంపానికి ముందు, తర్వాత తేడాలను ఆ చిత్రాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. మార్చి 28న భూకంపం సంభవించగా.. కార్టోశాట్-3 మార్చి 29న మయన్మార్‌లోని మాండలే, సగాయింగ్ నగరాలపై నుంచి ఈ ఫొటోలు తీసింది. వాటితోపాటు మార్చి 18న ఇదే ప్రాంతంపై నుంచి కార్టోశాట్-3 తీసిన చిత్రాలను పక్కపక్కన ఉంచిన ఇస్రో విపత్తుకు ముందు, తర్వాత ఈ ప్రాంతం ఎలా ఉందో స్పష్టంగా తెలియజేసింది.

## ప్రతీకార సుంకాలకు వేళయింది.. అన్ని దేశాలపైనా విధిస్తాం



తమ ఉత్పత్తులపై భారీగా దిగుమతి సుంకాలు విధిస్తున్న అన్ని దేశాలపైనా ప్రతీకార సుంకాల విధింపునకు సమయం ఆసన్నమైందని.. ఈ విషయంలో తగ్గేదే లేదని, ఏ దేశానికీ మినహాయింపులు ఇచ్చే ప్రసక్తే లేదని అమెరికా తేల్చిచెప్పింది. "అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ 100 శాతం, పాల ఉత్పత్తులపై ఈయూ దేశాలు 50 శాతం, బియ్యంపై జపాన్ 700 శాతం, వెన్న, చీజ్‌పై కెనడా 300 శాతం చొప్పున సుంకాలను విధిస్తున్నాయి" అంటూ కొన్ని దేశాల పేర్లు చెప్పి మరీ వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కారొలిన్ లెవిట్ అత్యంత తీవ్రమైన పదజాలంతో ధ్వజమెత్తారు. ఇవే కాక ఇంకా చాలా దేశాలు తమ ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించడం ద్వారా అనుచిత వాణిజ్య విధానాలకు పాల్పడుతున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధిక సుంకాల కారణంగా ఆయా మార్కెట్లలోకి అమెరికా ఉత్పత్తుల దిగుమతి అసాధ్యంగా మారిందని.. దీనివల్ల కొన్ని దశాబ్దాలుగా ఎంతో మంది అమెరికన్లకు ఉపాధి లేకుండా పోయిందని ఆందోళన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో.. ఇకపై ఆయా దేశాలపై రంగాల ఆధారిత సుంకాలు విధిస్తామని ఆమె తేల్చిచెప్పారు."దురదృష్టవశాత్తూ ఈ దేశాలన్నీ చాలాకాలంగా మా దేశాన్ని దోచుకుంటున్నాయి. ట్రంప్ విధించే కొత్త సుంకాలు అమెరికా వాణిజ్య బంధాల్లో చరిత్రాత్మక మార్పు తెస్తాయి." అని కారొలిన్ పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల అమలు నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్టు అధ్యక్షుడు (ట్రంప్) స్పష్టం చేశారని.. దీనిపై బుధవారం ఆయన ఒక ప్రకటన చేస్తారని ఆమె వెల్లడించారు. అయితే, ఈ తరహా దూకుడు విధానం అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని ట్రంప్ విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీకార సుంకాలకు సంబంధించి 'విమోచన దినం' పేరిట తాను విధించిన డెడ్‌లైన్ (ఏప్రిల్ 2) సమీపిస్తుండడంతో.. భారతదేశం కొన్ని సుంకాలను గణనీయంగా తగ్గించేందుకు సిద్ధమైందని ట్రంప్ మంగళవారం పేర్కొన్నారు. తాను విధించే ప్రతీకార సుంకాలు.. అమెరికా మిత్రపక్షాలను చైనాకు దగ్గర చేసే అవకాశం ఉందన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. తాను అనుసరిస్తున్న వ్యూహంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న కార్లపై సుంకాన్ని 2.5 శాతం మేర తగ్గిస్తూ యూరోపియన్ యూనియన్ ఇటీవలే తీసుకున్న నిర్ణయమే ఇందుకు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. మరికొన్ని దేశాలు కూడా అదే బాటలో నడవబోతున్నాయని ట్రంప్ అన్నారు.ఇతర దేశాల ఉత్పత్తుల దిగుమతులను నిరుత్సాహపరిచేలా పలు దేశాలు అనుసరిస్తున్న పన్ను, పన్నేతర విధానాలు, విధిస్తున్న నియమనిబంధనల జాబితాతో కూడిన 397 పేజీల నివేదికను ట్రంప్ సర్కారు విడుదల చేసింది. '2025 నేషనల్ ట్రేడ్ ఎస్టిమేట్ రిపోర్ట్ ఆన్ ఫారిన్ ట్రేడ్ బారియర్స్' పేరిట రూపొందించిన ఈ నివేదిక ప్రకారం..అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న దేశాల జాబితాలో భారత్ ఉంది. కొన్నిరకాల మద్యాలు, వాల్‌నట్స్ తదితరాలపై భారత్ 100-150న్ల సుంకాలు విధిస్తున్నట్టు అందులో వెల్లడించారు. అర్జెంటీనా, మెక్సికో, తదితర దేశాలు విధిస్తున్న విలువ ఆధారిత పన్నులు అమెరికా దిగుమతులకు భారంగా మారాయని వెల్లడించారు.

## ఎగిరే ట్యాక్సీలు వచ్చేశాయ్.. కానీ పైలట్‌లేకుండానే ప్రయాణం..

ప్రస్తుత కాలంలో ట్రాన్స్‌పోర్ట్ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయి. బైకులు, కార్లు, ట్యాక్సీల వినియోగం పెరిగినప్పటికీ, సాంకేతికత అభివృద్ధితో కొత్త ట్రెండ్ ప్రారంభమవుతుంది. ఈ క్రమంలోనే చైనా సంస్థ పైలట్ లేని ఫ్లైట్ ట్యాక్సీలను మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.ప్రస్తుతం బైక్, కార్ల ట్యాక్సీ ట్రెండ్ నడుస్తోంది. కానీ వీటికి చెక్ పెడుతూ కొత్తగా ఫ్లైట్ ట్యాక్సీలు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. చైనా సంస్థ రూపొందించిన పైలెట్ లేని ఫ్లైట్ ట్యాక్సీలను పర్యాటక ప్రయాణం కోసం వాణిజ్యంగా ప్రారంభించడానికి అక్కడి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో గ్వాంగ్‌జౌ, హెఫీ నగరాల మధ్య ఈ పర్యాటక ఎగిరే టాక్సీలను వినియోగించనున్నారు. ప్రస్తుతం ఎగిరే ఈ ట్యాక్సీలు జీపీఎస్, ఆటోనమస్ సిస్టమ్ ద్వారా పనిచేస్తాయి.ఈ వాహనాలు 100% స్వయంప్రతిపత్తి గా పనిచేస్తాయి. పైలట్ అవసరం లేకుండా, ఇవి ప్రీసెట్ మార్గాలపై అనువైన వేగంతో ఎగురతాయి. మనుషులు ఇవి నడపడం అవసరం లేకుండా, టెక్నాలజీ ద్వారా పూర్తిగా నియంత్రించబడతాయి. ఈ ప్రయాణం చాలా సులభం, సురక్షితంగా ఉంటుంది. సీసీటీవీ కెమెరాలు, 5%+% సిగ్నల్స్, అలర్ట్ సిస్టమ్స్ ద్వారా వీటిని పూర్తిగా ట్రాక్ చేయవచ్చు.ఈ ట్యాక్సీలు పైలట్ లేకుండా పర్యాటక సేవలకు అనుకూలంగా మారినప్పటికీ, 5%+% సిగ్నల్ ఆధారంగా టిక్కెట్లు కొనుగోలు చేయవచ్చు. మీరు చైనా గ్వాంగ్‌జౌ లేదా హెఫీ ప్రాంతాల్లో వీటి సేవలను ఉపయోగించాలనుకుంటే, టిక్కెట్లు సులభంగా సంస్థ, %ఎవ్ఙ ాజఙ్అశీఅ% భాగస్వామ్యంతో ఆన్‌లైన్ ద్వారా లేదా అక్కడికే వెళ్లి కొనుగోలు చేయవచ్చు. ఈ %జు౧216 ా% ట్యాక్సీలు స్వయంచాలకంగా 5%+% ద్వారా, అనుకూల మార్గాలపై ప్రయాణిస్తాయి. ఇవి తక్కువ ఎత్తులో, సునాయాసంగా, పర్యాటకులకు గమ్య స్థానాలకు చేర్చుతాయి. 16 ప్రొపెల్లర్‌లు ఉంచిన ఈ విమానాలు, వాయు రవాణాలో అందరికీ కొత్త అనుభవాన్ని అందిస్తాయి.గ్వాంగ్‌జౌ నగరంలో మీరు గగనతలాన్ని చూస్తూ పర్యాటకాలు, ప్రసిద్ధ ప్రాంతాలను చూడవచ్చు. చైనాలో సంస్థ 2017లో తన ప్రయోగాలను మొదలుపెట్టింది. 2020లో ఈ వాహనాలు మొదటిసారిగా గగనతలంలోకి వచ్చాయి. ఇప్పుడు %జుఝఅస్త్ర% సంస్థ సివిల్ ఏవియేషన్ ద్వారా పరిపూర్ణ ధృవీకరణ పొందినందున, వీటిని ఇప్పుడు మరింత విస్తృతంగా ఉపయోగించడం సాధ్యం అవుతుంది. ఇవి సీసీటీవీ కెమెరాలు, , ఆటోమేటెడ్ సిస్టమ్ ఆధారంగా నిరంతరం పర్యవేక్షణలో ఉంటాయి. అలాగే ఇవి తక్కువ ఎత్తులో పని చేయడం వలన ప్రాణాంతక ప్రమాదాల ప్రభావం తక్కువగా ఉంటుందని చెబుతున్నారు.







ఆ టీచర్ 15 ఏళ్ల బాలుడిపై కన్నేసింది. అతడితో చాలా చనువుగా ఉండేది. ఇద్దరూ ఫోన్‌లో గంటలు గంటలు మాట్లాడుకునే వారు. చాటింగులు చేసుకునే వారు. ఓ రోజు బాలుడి తల్లి ఆ ఫోన్ చాటింగులను చూం ంది. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే గాడితప్పుతున్నారు. విద్యార్థుల్ని కన్న బిడ్డల్లా చూసుకోవాల్సింది పోయి.. వారిపైనే కన్నేస్తున్నారు. తమ కామ దాహానికి వారిని బలి చేస్తున్నారు. మగ ఉపాధ్యాయులు.. బాలికలను లైంగికంగా వేధించటం అన్నది తరచుగా ఎక్కడో ఓ చోట జరుగుతూ ఉంటుంది. కానీ, మహిళా ఉపధ్యాయులు బాలురను లైంగికంగా వేధించే సంఘటనలు అత్యంత అరుదుగా జరుగుతూ ఉంటాయి. అలాంటి అత్యంత అరుదైన ఘటనే అమెరికాలో చోటుచేసుకుంది. ఓ టీచరమ్మ 15 ఏళ్ల బాలుడిపై కన్నేసింది. అతడ్ని లైంగికంగా వేధించింది. చివరకు పాపం పండి జైలు పాలు అయింది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. అమెరికాకు చెందిన 30 ఏళ్ల క్రిస్టినా ఫార్మెల్లా డౌనర్స్ గ్రూవ్ సౌత్ హై స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తూ ఉండేది. ఆ స్కూల్లో చదివే 15 ఏళ్ల బాలుడిపై ఆమె కన్నేసింది. డిసెంబర్ 2023 నుంచి అతడ్ని లైంగికంగా వేధించటం మొదలెట్టింది. మార్చి నెలలో బాలుడి ఫోన్‌ను అతడి తల్లి చెక్ చేసింది. అప్పుడు క్రిస్టినా.. బాలుడి మధ్య జరిగిన 18 ప్లస్ చాటింగ్ కంట పడింది.

దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మార్చి 16న కారులో భర్తతో పాటు వెళుతున్న క్రిస్టినాను అడ్డగించారు. అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.విచారణ చేశారు. విచారణ సందర్భంగా క్రిస్టినా మాట్లాడుతూ.. ' నేను చాలా అందంగా ఉంటాను. నా అందానికి ఎవ్వరూ సాటి లేరు. నేను చాలా మంచిదాన్ని. ఆ బాలుడ్ని చాలా బాగా చూసుకునే దాన్ని. అతడు నాకు తెలియకుండా నా ఫోన్ తీసుకున్నాడు. నా ఫోన్ నుంచి.. అతడి ఫోన్‌కు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుకున్నాడు. తర్వాత నా ఫోన్‌లో మెసేజ్‌లు డిలేట్ చేశాడు. నన్ను బ్లాక్ మెయిల్ చేయడానికి ప్లాన్ చేశాడు' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఆమెను కండీషన్ బెయిల్ మీద విడుదల చేశారు. ఏప్రిల్ 14వ తేదీన ఆమె కోర్టులో హాజరు కానుంది. నేరం రుజువైతే ఆమెకు కఠిన శిక్షలు పడే అవకాశం ఉంది.

# శ్రీ వెంకటేశ్వర శివ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న కెహెచ్ఆర్





**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర శివ వీరాంజనేయ ఆలయం 21వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్ కొలను హనుమంత్ రెడ్డి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. లోక కళ్యాణం కోసమే ఆలయాల్లో భగవంతుని కళ్యాణాలు జరుపుకోవడం ప్రజలకు ఎంతో మేలని ఆయన తెలిపారు. ఆలయ కమిటీ వారు అందరూ ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు తునికి కృష్ణారావు, జి బీరప్ప, పి రాఘవేంద్రరావు, పి మహిపాల్ రెడ్డి, వి ఆంజనేయ శర్మ, యు దేవేందర్, ఎస్ శ్యామ్ రావు, జై గోపాల చారి, ఏ వీరేష్, బి మల్లారెడ్డి, బి నర్సింగ్ రావు, ఎల్ నాగభూషణం, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత యాదవ్, ఏ పుల్లంరాజు పి ప్రవీణ్ కుమార్ సంతోష్ గుప్తా, బి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జైభీమ్, జై బాపు, జై సంవిధాన్ అభియాన్ విజయవంతం చేయాలి

## పార్టీ శ్రేణులకు కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపు







**కుత్బుల్లాపూర్,ప్రజాజ్వాల:**
రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ అధిష్టానం చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7వ, 8వ,9వ డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేయాలన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ,ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందని వివరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర , మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్, రాజేందర్, రామ్ చందర్ నాయక్, సాయి, లోకనద్, మురళి కృష్ణ, అరవింద్, తిరుపతి రెడ్డి, రాజి రెడ్డి, మధు, భూపతి కుమార్, కోటేశ్వర్, రాధా, నవ్య, సురేందర్ రెడ్డి, రవీందర్, హరి బాబు, రఘు, సురేష్, చిన్న కుమార్ యాదవ్, శ్రీనివాస్, బాలాజీ, శ్రీ రామ్ రెడ్డి, తులసి దాస్, మౌళీశ్వర్, శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రుత్విక్, చింకు, నాగరాజు, జ్యోతి, విజయ్, మురళి, రామ, వెంకటేష్ పటేల్, లక్ష్మణ్, హరీష్, గౌస్, శరత్, యశోద, గిరిజ కుమారి, శ్రీదేవి,హేమ రెడ్డి, సునీత, నగిన, కరుణ, కోటేశ్వరి పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా ఈ నెల 6న పలు ప్రాంతాల్లో జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# హెచ్ సియు భూములు అమ్మితే ఖబర్దార్

## -ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎంపీ ఈటెల రాజేందర్ నిరసన



**హైదరాబాద్, ప్రజాజ్వాల:**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మితే ఖబర్దార్ అని భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు పలువురు నాయకులు బుధవారం హెచ్ సియు భూముల అమ్మకాలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..1969 లో మా రాష్ట్రం మాకు కావాలని తెలంగాణ సమాజం విద్యార్థిలోకం ఆనాడు ఉద్యమాలు చేసింది. 369 మంది విద్యార్థులను ఆనాటి ప్రభుత్వం పొట్టన పెట్టుకుంది. ఆ విద్యార్థుల త్యాగ ఫలితంగా.. 6 పాయింట్ ఫార్ములాలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు జరిగింది. విశ్వవిద్యాలయం కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత భూములు అమ్మకపోతే ఒక్క రోజు కూడా ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి లేదని చెప్పి యూనివర్సిటీ భూములు అమ్ముతున్నారు.
400 ఎకరాలు 40 వేల కోట్లకు అమ్మి సర్కారు నడపాలనే సిగ్గుమాలిన పనికి రేవంత్ రెడ్డి సర్కార్ ఒడిగట్టింది. యూనివర్సిటీ అధికారులు విద్యార్థులు ఈ అమ్మకానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారు. హెచ్ సి యు ను ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యూనివర్సిటీ గా తయారు చేయాలని ఆశపడుతున్నారు. ఒకపక్క ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లు కట్టడానికి కనీసం స్మశాన వాటికలకు కూడా హైదరాబాదులో స్థలం దొరకడం లేదు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా మారవద్దు కాంక్రీట్ జంగిల్ గా హైదరాబాదును చేయవద్దని విద్యార్థులు మొక్కవోని ధైర్యంతో ఆందోళన చేస్తుంటే వారి మీద ప్రభుత్వం పోలీసుల్ని ఉసిగొల్పి దాడులు చేసి విద్యార్థుల రక్తం కళ్ల చూస్తున్నారు. వందల బుల్డోజర్లతో చెట్లను కూల్చివేసి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులు మద్దతు తెలుపుతున్నారు.
భూములు కాపాడాలని కోరుతున్నారు. వారికి సంఘీభావంగా ఢిల్లీలో ఈరోజు మేము కూడా ఆందోళన చేశాము. నిన్ననే విద్యాశాఖ మంత్రిని పర్యావరణ శాఖ మంత్రిని కలిసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు కాపాడరని వినతి పత్రం కూడా ఇచ్చాము. బిజెపి శాసనసభ పక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లందరూ కూడా ఢిల్లీకి వచ్చారు అందరం కలిసి ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్లో మా నిరసనను తెలియజేశాము. భూములు అమ్మితే ఖబర్దార్ అని హెచ్చరిక జారీ చేస్తున్నాము. భూముల రక్షణకు మేము అండగా ఉంటామని హామీ ఇస్తున్నాము. పార్టీ యావత్తు విద్యార్థులకు అండగా ఉంటుంది.

# హెచ్ సియు భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలి

## -సిపిఎం నాయకులు



**పాలకుర్తి, ప్రజాజ్వాల:**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థి నేతల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనికి తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని అప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని అనాలిచిత నిర్ణయం వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు, జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, గ్రామ నాయకులు పనికర రాజు, నక్క రమేష్, కొంకటి బుచ్చయ్య, సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, తోట రాజు, పెండ్లి భాస్కర్, రాచర్ల రాజు, ఏ నాగరాజు, జి కరీం, ఏ సందీప్, ఎండి మైబు, ఎండి అబ్బాస్, ఏ కుమార్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చేసిన అశోక్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్

**పటాన్ చెరు, ప్రజాజ్వాల:**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండల్ గడ్డపోతారం మున్సిపాలిటీ గడ్డ పోతారం చెట్ల పోతారం లో రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మరియు ఎన్ఎంఆర్ యువసేన సీనియర్ నాయకులు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్.




నిరుపేదలకు సైతం సన్న బియ్యం అందించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. గడపతారం చెట్లపోతారు మల్లి నగర్ వివిధ కాలనీలో వాసులు రేషన్ బియ్యం లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె కృష్ణ మోహన్,బి రాములు,కె సత్యనారాయణ, బి యాదగిరి,నర్సింలు,పి నవీన్ కుమార్,పట్నం సత్తయ్య,శ్రీనివాస్,రేషన్ డీలర్ల, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక (మిడ్కో) కు నివాళులర్పించిన లిబరేషన్

## - ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి



**జనగామ జిల్లా, ప్రజాజ్వాల:**
మావోయిస్టు నాయకురాలు విప్లవ రచయిత్రి కడవెండి గ్రామానికి చెందిన రేణుక అలియాస్ మిడ్కో కు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జనగామ జిల్లా కమిటీ నివాళులర్పించింది. రేణుకా అంత్యక్రియల్లో ఆ పార్టీ జిల్లా కమిటీ పాల్గొంది రేణుక మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జనగాం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ విప్లవాల పుటిగడ్డపై జన్మించి విప్లవోద్యమంలో సుదీర్ఘకాలం పనిచేసే రేణుక స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ప్రజల ముందు ఉంచారని తెలిపారు. పీడిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి నమ్ముకున్న సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు యుద్ధ రంగంలో నిలిచిందని ఆమె సేవలను కొనియాడారు. రచయిత్రిగా సాహిత్యంలో తనకంటూ ఒక గుర్తింపు సాధించి విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో అటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ ప్రజల దిక్కారాన్ని, ఈ ప్రాంత విప్లవ వారసత్వాన్ని చాటి చెప్పిందని గుర్తు చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తమ బిడ్డలపై యుద్ధం చేస్తుందని, కుట్రపూరితంగా ఎన్కౌంటర్లకు పాల్పడుతుందని విమర్శించారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరిపి రాజకీయ పరిష్కారాన్ని చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి వెంట ఆ పార్టీ జిల్లా నాయకులు జీడి సోమయ్య, తూర్పాటి సారయ్య,గ్యారా రాజు మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నాలమాస రమేష్ .ఉద్యమ కారుల సంఘం జిల్లా నాయకులు సాంఘి వెంకన్న.ఉమాకర్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సూపర్ మార్కెట్లో చాక్లెట్ చోరీ.. 13 బాలుడికి చిత్రహింసలు



**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**

ఎలాగోలా ఈ విషయం బయటకు రావడంతో పెద్ద ఎత్తున ప్రజలు డీమార్ట్ ఎదుట ఆందోళన చేపట్టారు. దాంతో పోలీసులు కూడా వచ్చారు. బాలుడిని రెస్క్యూ చేసి మొదట స్టేషన్ కు తీసుకెళ్ళారు. తరువాత ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. బాలుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీ మార్ట్ మీద కేసు నమోదు చేసినట్టుగా పోలీసులు తెలిపారు. పిల్లలకు చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం.. వాటి కోసం పిల్లలు అప్పుడప్పుడు అబద్దాలు చెబుతుంటారు.. ఇంట్లో చెప్పకుండా డబ్బులు తీసుకుని చాక్లెట్స్ కొనుక్కుతినేవాళ్లు కూడా ఉంటారు. అలాగే, మరికొందరు పిల్లలు షాపు, సూపర్ మార్కెట్ వంటి ప్రదేశాలకు వెళ్లినప్పుడు కూడా చాక్లెట్ కనిపించగానే ఎలాగాలో తినేయాలని ప్రయత్నిస్తుంటారు. అలాంటి పనినే చేశాడు ఓ 13ఏళ్ల బాలుడు.. దానికి ఆ సూపర్ మార్కెట్ సిబ్బంది దారుణంగా ప్రవర్తించారు. బాలుడని కూడా చూడకుండా చాక్లెట్ చోరీ చేశాడనే నెపంతో చిత్రహింసలకు గురిచేశారు. ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే..పోలీసులు చెప్పిన వివరాల మేరకు.. నల్గొండ జిల్లా పెద్దవూర మండలానికి చెందిన 13 ఏళ్ళ బాలుడు మంచాల మండలం నోములలోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అతడు మంగళవారం ఇబ్రహీంపట్నంలో ఉన్న మెగా డీమార్ట్ వద్దకు వస్తువులు కొనడానికి వచ్చాడు. అయితే దుకాణంలో చాక్లెట్ దొంగతనం చేశాడంటూ ఆ బాలుడిని మధ్యాహ్నం 12 గంటల సమయంలో మెగా డీమార్ట్ యజమానులు, నిర్వాహకులు.. అండర్‌గ్రౌండ్‌లో ఉన్న గోదాములోకి తీసుకెళ్లారు. రాత్రి 8 గంటల వరకు అక్కడే ఉంచి విపరీతంగా కొట్టారు.ఎలాగోలా ఈ విషయం బయటకు రావడంతో పెద్ద ఎత్తున ప్రజలు డీమార్ట్ ఎదుట ఆందోళన చేపట్టారు. దాంతో పోలీసులు కూడా వచ్చారు. బాలుడిని రెస్క్యూ చేసి మొదట స్టేషన్ కు తీసుకెళ్ళారు. తరువాత ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. బాలుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీ మార్ట్ మీద కేసు నమోదు చేసినట్టుగా పోలీసులు తెలిపారు.

# వర్షాలే వర్షాలు.. తెలంగాణలోని ఆ జిల్లాలకు ఉరుములు, మెరుపులతో వడగళ్ల వాన.. తాజా రిపోర్ట్



**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టనున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేటి నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. వర్షాల వల్ల ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్య మహారాష్ట్ర దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర దాని సమీప ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరీన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఇవాళ(బుధవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురవనుండగా.. వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. ఆవర్తనం, ద్రోణి ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలోని కొన్ని జిల్లాలలో గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బుధవారం గరిష్టంగా ఆదిలాబాద్‌లో 41 కనిష్టంగా రామగుండంలో 35.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. మంగళవారం తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, భద్రాచలం, రామగుండం, హైదరాబాద్, ఖమ్మం, రామగుండం, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయింది.

# సర్పాల సయ్యాట.. సాయం సంధ్య వేళలో గంటన్నర పాటు నాట్యం..


**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**

దాదాపు గంటన్నర పాటు రెండు పాములు సయ్యాట చేస్తే అలా చూస్తూ ఉండి పోవడమే స్థానికుల పనైంది. అటు, ఇటు రోడ్డుపై వెళ్లే గ్రామస్తులు తమ సెల్ ఫోన్ లలో ఫొటోలు, వీడియోలు చిత్రీకరిస్తూ పాములను ఆసక్తిగా గమనించగా, మరి కొందరేమో దాదాపు 15 అడుగులకు పైగా పొడవు వున్న రెండు భారీ సర్పాలను చూసి భయంతో పరుగులు తీశారు. ఇలాంటి ఘటన తిరుపతి జిల్లాలో రెండు రోజుల క్రితం జరిగింది. పాములను చూస్తే సాధారణంగా అందరికీ భయమే. కొంతమంది పాము పేరు ఎత్తడానికి కూడా ఇష్టపడరు. ఒక వేళ పాము కనిపిస్తే ఇక అంతే సంగతి. దరిదాపు ల్లోకి వెళ్ళే సాహసం కూడా చేయరు. అలాంటిది చుట్టూ ఎంతో మంది చూస్తున్నా అదేమీ పట్టనట్టు ఒకదాన్ని మరొకటి పెన వేసుకొని దాదాపు గంటన్నర పాటు రెండు పాములు సయ్యాట చేస్తే అలా చూస్తూ ఉండి పోవడమే స్థానికుల పనైంది. అటు, ఇటు రోడ్డుపై వెళ్లే గ్రామస్తులు తమ సెల్ ఫోన్ లలో ఫొటోలు, వీడియోలు చిత్రీకరిస్తూ పాములను ఆసక్తిగా గమనించగా, మరి కొందరేమో దాదాపు 15 అడుగులకు పైగా పొడవు వున్న రెండు భారీ సర్పాలను చూసి భయంతో పరుగులు తీశారు. ఇలాంటి ఘటన తిరుపతి జిల్లాలో రెండు రోజుల క్రితం జరిగింది.తిరుపతిలోని కేవీబీ పురం మండలం కలత్తూరులో ఇలాంటి అరుదైన సంఘటన చోటు చేసుకుంది. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెలుగులోకి వచ్చింది. తన్మయంతో జతకట్టి పెనవేసుకున్న రెండు భారీ సర్పాలు నాట్యం చేస్తూ రోడ్డు పక్కనే ముళ్ళ పొదల్లో దర్శనం ఇవ్వడంతో చూడటానికి భలే ఉందని స్థానికులు ఆసక్తి చూపారు. ఇలా కలత్తూరు గ్రామంలోని పెద్ద చెరువు వద్ద పాముల సయ్యాట కనువిందు చేసింది.

# పసిడి ప్రియులకు కాస్త ఊరట..!

## హైదరాబాద్‌లో స్వల్పంగా తగ్గిన బంగారం ధర.. ఇవాళ్టి బంగారం, వెండి ధరలు..

**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**



ఎప్పటి కప్పుడు పుత్తడి ధర దిగివస్తుందనే వార్తలు వస్తూనే ఉన్నాయి. కానీ, గోల్డ్ రేట్ మాత్రం త్వరలోనే లక్షను క్రాస్ చేసేందుకు చేరువైంది. ఇక గత వారం రోజులగా చూసుకుంటే బంగారం ధర భారీగా పెరుగుతోంది. అయితే, ఇవాళ పసిడి ప్రియులకు కాస్త ఊరట కల్పించింది. ధరల పెరుగుదలకు చిన్న బ్రేక్ పడింది. ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు.. భగ్గుమంటున్న బంగారం ధర సామాన్య, మధ్య తరగతి ప్రజల్ని భయాందోళనకు గురి చేస్తోంది. మిడిల్ క్లాస్ ప్రజలు గోల్డ్‌ని ఇకపై ఫోటోల్లో మాత్రమే చూసుకోవాలేమో అన్నట్టుగా బంగారం భయపెడుతోంది. ఎక్కడ తగ్గేది లేదంటూ గత కొన్ని సంవత్సరాలుగా పసిడి పరుగులు తీస్తూనే ఉంది.. ఎప్పటి కప్పుడు పుత్తడి ధర దిగివస్తుందనే వార్తలు వస్తూనే ఉన్నాయి. కానీ, గోల్డ్ రేట్ మాత్రం త్వరలోనే లక్షను క్రాస్ చేసేందుకు చేరువైంది. ఇక గత వారం రోజులగా చూసుకుంటే బంగారం ధర భారీగా పెరుగుతోంది. అయితే, ఇవాళ పసిడి ప్రియులకు కాస్త ఊరట కల్పించింది. ధరల పెరుగుదలకు చిన్న బ్రేక్ పడింది. ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. 24 క్యారెట్ల మేలిమి బంగారం రేటు తులానికి రూ. 92 వేల 830 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల నగల తయారీ బంగారం ధర 10 గ్రాములకు ఏ మార్పు లేకుండా రూ. 85 వేల 090 వద్ద స్థిరంగా ట్రేడవుతోంది. ఈ క్రమంలో దేశంలోని వివిధ పట్టణాలు, నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఓ సారి పరిశీలినట్టయితే ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,240 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,980 వద్ద ఉంది. ఇక ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,090 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,830 వద్ద ఉంది. అటు,చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,090 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,830 వద్ద ఉంది.ఇకపోతే, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,090 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,830 వద్ద ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,110 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,850 వద్ద ఉంది. ఐటీ రాజధాని బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,090 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,830 వద్ద ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,090 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,830 వద్ద ఉంది. కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.85,090 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,830 వద్ద ఉంది.ఇవాళ్టి వెండి ధరలు..బంగారంతో పాటు వెండి సైతం ఇవాళ కాస్త ఉపశమనం కల్పించింది. క్రితం రోజు రూ. 1000 మేర పెరిగి కొత్త గరిష్ఠాలను తాకిన వెండి రేటు ఇవాళ అదే రేటు కిలోకు రూ. 1,13,900 వద్ద స్థిరంగా ట్రేడవుతోంది.అయితే, పైన చెప్పిన బంగారం, వెండి ధరలు ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 8 గంటల లోపుగా అందిన సమాచారం మేరకు మాత్రమేనని గుర్తుంచుకోవాలి.. అయితే, మధ్యాహ్నానికి బంగారం ధరలు మారవచ్చు. అలాగే జీఎస్టీతో పాటు స్థానిక పన్నులు కలిపితే ప్రాంతాలను బట్టి బంగారం రేట్లు వేరు వేరుగా ఉంటాయి. కొనుగోలు చేసే ముందే పూర్తి సమాచారం తెలుసుకోవడం మంచిది.

# దైవ దర్శనకోసం వెళ్తే దారుణం.. ఆ రోజు రాత్రి ఏం జరిగిందంటే.. సంచలన విషయాలు..

రాత్రి 10.30 సమయంలో కాలకృత్యాల కోసం ఆలయానికి ముందు ఉన్న గుట్టల సమీపంలోకి మహిళ వెళ్ళింది. ఆమెకు తోడుగా బంధువు సైతం వెళ్ళాడు. అయితే ఈ ఇద్దరినీ ఒంటరి జంటగా గమనించిన నలుగురు యువకులు.. వారిని బెదిరించి ఇంకొంత దూరం నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపిన ఊర్కొండపేట గ్యాంగ్ రేప్ ఘటన కేసును పోలీసులు చేధించారు. ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయానికి మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన మహిళపై యువకుల సామూహిక అత్యాచారం ఘటన తెలంగాణలో తీవ్ర కలకలం రేపింది. గత శనివారం ఆంజనేయ స్వామివారికి మొక్కులు చెల్లించుకునేందుకు ఓ వివాహిత తల్లిదండ్రులు, పిల్లలతో కలిసి ఆలయానికి వచ్చారు. ఆ రోజు రాత్రి ఆలయ ప్రాంగణంలో నిద్ర చేయాలని భావించారు. అయితే సదరు వివాహిత తెలిసిన బంధువును ఆలయానికి రమ్మని పిలిచింది. ఇద్దరు ఆలయానికి కొంత దూరంలో మాట్లాడుకుంటున్నారు. రాత్రి 10.30 సమయంలో కాలకృత్యాల కోసం ఆలయానికి ముందు ఉన్న గుట్టల సమీపంలోకి మహిళ వెళ్ళింది. ఆమెకు తోడుగా బంధువు సైతం వెళ్ళాడు. అయితే ఈ ఇద్దరినీ ఒంటరి జంటగా గమనించిన నలుగురు యువకులు.. వారిని బెదిరించి ఇంకొంత దూరం నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. ఈ నలుగురు మరో ముగ్గురు మిత్రులను అక్కడికి పిలిచారు. అనంతరం వివాహితతో వచ్చిన బంధువును అక్కడే కట్టేసి%ౌ% ఆమెను బెదిరించి వరుసగా ఏడుగురు నిందితులు ఒకరి తర్వాత ఒకరు అత్యంత పాశవికంగా గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారు. నిందితుల్లో ఒకరైన కార్తీక్ అనే వ్యక్తి బాధిత మహిళ పై మూత్ర విసర్జన చేశాడు. అనంతరం నగ్నంగా ఫోటోలు, వీడియోలు తీసి పోలీసులకు చెప్తే చంపేస్తామని బెదిరించారు. తెల్లవారు జామున ఇద్దరి దగ్గర ఉన్న బంగారం, నగదును దోచుకొని అక్కడి నుంచి








పంపించారు.ఆలస్యంగా వెలుగులోకి ఘటన:అయితే గ్యాంగ్ రేప్ అంశం బయట తెలిస్తే పరువు పోతుందన్న భావనలో పోలీసులకు ఫిర్యాదు చేయలేదు బాధితురాలు. నగలు, నగదు దోచుకున్నారని మాత్రమే సోమవారం ఉదయం ఫిర్యాదు చేశారు. అయితే ఆ ఫిర్యాదు దర్యాప్తులో ఈ కిరాతక ఘటన వెలుగులోకి వచ్చింది. అదే రోజు ఏడుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని రహస్య ప్రాంతంలో విచారించారు. చేసిన నేరాన్ని ఒప్పుకోవడంతో పోలీసులు టెక్నికల్, మెడికల్ ఆధారాలను సేకరించారు. బాధితురాలు, ఆమె బంధువు స్టేట్మెంట్ రికార్డు చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ కేసును సీరియస్ గా తీసుకొని స్వయంగా పర్యవేక్షించారు.గ్యాంగ్ రేప్ కు పాల్పడిన మార్పకుల ఆంజనేయులు, సాదిక్ బాబా, వాగుల్దాస్ మణికంఠ, కార్తీక్, మట్టా మహేష్ గౌడ్, హరీష్ గౌడ్, మట్టా ఆంజనేయులు గౌడ్ లను అరెస్టు చేసినట్లు ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. నిందితులను త్వరలోనే పోలీసు కస్టడీకి తీసుకొని ఇంకా లోతుగా దర్యాప్తు చేస్తామని తెలిపారు. బాధితులకు న్యాయం చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ విచారణను కోరుతమని చెప్పారు. ఇక బాధిత మహిళలకు ప్రభుత్వం తరపున పరిహారం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్యాంగ్ గతంలో దోపిడీ నేరాలకు పాల్పడినట్లు సమాచారం ఉందన్నారు. అయితే ఇంకో గ్యాంగ్ ఉన్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో దానిపైన విచారణ చేస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరగకుండా జాగ్రతలు తీసుకుంటామని ఎస్పీ వైభవ్ గైక్వాడ్ వెల్లడించారు.

# ఆస్పత్రిలో మగబిడ్డ కిడ్నాప్.. సినీ ఫక్కీలో నిందితురాలిని పట్టుకున్న పోలీసులు! టీవీ9కు ప్రత్యేక అభినందన





**హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి**

రంపచోడవరం ఆసుపత్రిలో ఐదు రోజుల బిడ్డను ఒక మహిళ నర్సునంటూ అపహరించింది. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు నిందితురాలిని గుర్తించి, చింతూరు సమీపంలో పట్టుకున్నారు. టీవీ9 వార్తల సాయంతో బిడ్డను తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితురాలి వెనుక ఇతర వ్యక్తులు ఉన్నారా అని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఓ మహిళ ఆసుపత్రి సిబ్బందిని బురిడీ కొట్టించింది. ఏకంగా నర్సునని చెప్పి మగ బిడ్డని ఎత్తుకెళ్లింది. చివరకు పోలీసులకు చిక్కి కటకటాల పాలైంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ఐదు రోజుల మగ బిడ్డ కిడ్నాప్ కేసును పోలీసులు చేదించారు. బిడ్డను తీసుకెళుతున్న క్రమంలో సీసీ కెమెరాలు రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా నిందితురాలను గుర్తించారు. నిందితురాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అశ్వినిని ఆర్టీసీ బస్సులో ఐదు రోజుల మగ బిడ్డను తీసుకెళ్లడం గుర్తించి, సినిమా తరహాలో చింతూరు సమీపంలో నిందితురాలని పట్టుకున్నారు. బిడ్డను పోలీసు బందోబస్తులో ప్రత్యేక అంబులెన్స్‌లో చింతూరు నుంచి రంపచోడవరం తీసుకొచ్చి ఆస్పత్రిలోనే తల్లిదండ్రులకు చెంతకు చేర్చారు. ఆసుపత్రిలో సిబ్బంది ఉండగానే తాను ఒక స్టాఫ్ నర్స్ నంటూ బిడ్డకు కామెర్లు ఉన్నాయి ప్రత్యేక వార్డు షిఫ్ట్ చేయాలని తల్లి, తండ్రిని నమ్మించి బిడ్డను తీసుకుని వెళ్లిపోయింది అశ్విని. ఆసుపత్రిలో సెక్యూరిటీ లేకపోవడం వల్లే బిడ్డ కిడ్నాప్ గురైనట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. బిడ్డను పట్టుకునే క్రమంలో టీవీ9లో వచ్చిన వార్త వల్ల తమ బిడ్డను కనిపెట్టడంలో సాయం అందింది అంటూ, తమ బిడ్డ దొరకడంలో టీవీ9 ప్రత్యేక పాత్ర ఉందని, అందుకోసం టీవీ9కు మేం రుణపడి ఉన్నామంటూ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. నిందితులను పట్టుకునే క్రమంలో, మీడియాలో వచ్చిన సమాచారం ఆధారంగా బిడ్డను రెండు గంటల వ్యవధిలో పట్టుకున్నామని రంపచ ోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ ప్రెస్ మీట్ లో తెలిపారు. అయితే నిందితురాలి వెనకాల ఇంకెవరైనా ఉన్నారని కోణంలో దర్యాప్తు చేస్తున్నామంటూ డీఎస్పీ వెల్లడించారు.

# స్పోర్ట్స్

## నెట్ సెషన్ లో కోహ్లీ-సిరాజ్.. బాండింగ్ చూస్తే వావ్ అనాల్సిందే!

మ్యాచ్ ముందు కోహ్లీ, సిరాజ్ నెట్ సెషన్ వీడియో వైరల్ అయింది. ఒకరిని ఒకరు ప్రత్యర్థులుగా ఎదుర్కోనాల్సి వచ్చినా, వారి స్నేహబంధం ఎక్కడా తగ్గలేదని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. సిరాజ్ 8 ఏళ్ల ప్రయాణానికి ముగింపు చెప్పిచేరడం అనూహ్య పరిణామం. ఏప్రిల్ 2న ఈ ఉత్కంఠ భరిత మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ 2025 మ్యాచ్‌లతో ఉత్కంఠ భరితమైన వాతావరణాన్ని కల్పిస్తున్నది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) గుజరాత్ టైటాన్స్ (%+u%) తో తలపడేందుకు సిద్ధంగా ఉండగా, ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ, మహమ్మద్ సిరాజ్ మధ్య జరిగే పోరు ప్రత్యేకంగా మారనుంది. %=జదీ%, సిరాజ్‌ను వేలంలో విడిచిపెట్టడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. 2017 నుండి బెంగళూరు జట్టులో ఉన్న సిరాజ్, ఎనిమిదేళ్ల తర్వాత కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాడు. కానీ వారి మధ్య గల సోదర బంధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు, ఆ ఇద్దరు మైదానంలో ఒకరిని ఒకరు ఎదుర్కోనున్నారు.సిరాజ్ గురించి విరాట్ కోహ్లీ ఎప్పుడూ గొప్ప స్నేహితుడిగా పేర్కొంటూ ఉంటాడు. అదే విధంగా, సిరాజ్ కూడా కోహ్లీ తనకు సోదరుడిలా ఉన్నాడు అని అనేక సందర్భాల్లో చెప్పాడు. కానీ ఈసారి వారు వేర్వేరు జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే, మ్యాచ్‌కు ముందే ప్రాక్టీస్ సెషన్‌లో ఈ ఇద్దరు సరదాగా గడిపారు.గుజరాత్ టైటాన్స్ తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో సిరాజ్-కోహ్లీ కలిసి ఉన్న వీడియోను పంచుకుంది. ఆ వీడియోకు "సచ్ బటానా, ఇస్సీ కా ఇంతేజార్ కర్ రహే ది నా? చటైటాన్స్‌ఫ్యామ్?" అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

దీనిని అభిమానులు పెద్ద ఎత్తున షేర్ చేసుకుంటూ, ఈ ఇద్దరి స్నేహాన్ని కొనియాడుతున్నారు. ఈ సీజన్‌ను అద్భుతంగా ప్రారంభించింది.

## అప్పుడు బుమ్రా బౌలింగ్ లో సిక్స్.. కట్ చేస్తే.. బంపర్ ఆఫర్ కొట్టేసిన ఆసీస్ చిచ్చరపిడుగు!




ఆస్ట్రేలియా 2025-26 సీజన్ కోసం తన సెంట్రల్ కాంట్రాక్టులను ప్రకటించింది. ఈ లిస్టులో సామ్ కాన్‌స్టాస్, మాథ్యూ కుహ్నెమాన్, బ్యూ వెబ్‌స్టర్ వంటి యువ ఆటగాళ్లకు స్థానం దక్కింది. బుమ్రా బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఆకట్టుకున్న కాన్‌స్టాస్, ఈ అవకాశం తనకే సరిగ్గా సరిపోతుందని నిరూపించుకున్నాడు. ఆసీస్ టెస్టు జట్టు యువ రక్తంతో మరింత బలపడనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు 2025-26 సీజన్ కోసం సెంట్రల్ కాంట్రాక్టులను ప్రకటించింది. ఈ జాబితాలో యువ ఆటగాడు సామ్ కాన్‌స్టాస్, ఎడమచేతి వాటం స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమాన్, ఆల్ రౌండర్ బ్యూ వెబ్‌స్టర్ కు స్థానం లభించింది. ఈ ముగ్గురు ఆటగాళ్లు తమ అద్భుతమైన ప్రదర్శనతో ఆస్ట్రేలియా జట్టులో స్థిరపడే అవకాశాన్ని దక్కించుకున్నారు. కేవలం 19 ఏళ్ల వయసులోనే సామ్ కాన్‌స్టాస్ తన టెస్ట్ అరంగేట్రాన్ని చిరస్మరణీయంగా మలచుకున్నాడు. మెల్‌బోర్న్ బాక్సింగ్ డే టెస్ట్‌లో భారత్‌పై ఆడిన అతను జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ధీటుగా ఎదుర్కొని 65 బంతుల్లో 60 పరుగులు చేశాడు. ఈ అద్భుత ప్రదర్శన అతనికి క్రికెట్ ఆస్ట్రేలియా కాంట్రాక్ట్ జాబితాలో స్థానం కల్పించింది. ఈ జాబితాలో మాథ్యూ కుహ్నెమాన్ కూడా చోటు దక్కించుకున్నాడు. ఈ ఏడాది శ్రీలంకతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతను 16 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. అయితే, మ్యాచ్ అధికారులు అతని బౌలింగ్ యాక్షన్‌పై అనుమానాలు వ్యక్తం చేసినా, బ్రిస్బేన్‌లోని నేషనల్ క్రికెట్ సెంటర్‌లో జరిగిన పరీక్షల తర్వాత అతనికి క్లియర్ లభించింది. ఆస్ట్రేలియా జట్టు జూన్‌లో లార్డ్స్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌లో మూడు టెస్టులు ఆడనుంది.

నవంబర్‌లో పెర్త్ వేదికగా తొలి యాషెస్ టెస్ట్ ప్రారంభం కానుంది. ఈసారి ఆస్ట్రేలియా జట్టు యువ ఆటగాళ్లకు పెద్దగా అవకాశం ఇచ్చింది. సామ్ కాన్‌స్టాస్, మాథ్యూ కుహ్నెమాన్, బ్యూ వెబ్‌స్టర్ వంటి ఆటగాళ్లు రాబోయే సంవత్సరాల్లో ఆసీస్ జట్టుకు కీలక ఆటగాళ్లుగా మారే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఆస్ట్రేలియా టెస్ట్, వన్డే, టీ20 ఫార్మాట్లలో సమతుల్యమైన బలమైన జట్టును తయారు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025-26 ఆస్ట్రేలియా పురుషుల సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా:జేవియర్ బార్ట్‌లెట్ , స్కాట్ బోలాండ్ , అలెక్స్ కారీ , పాట్ కమ్మిన్స్ , నాథన్ ఎల్లిస్ , కామెరాన్ గ్రీన్ , జోష్ హాజిల్‌వుడ్ , ట్రావిస్ హెడ్ , జోష్ ఇంగ్లిస్ , ఉస్మాన్ ఖవాజా , సామ్ కాన్‌స్టాస్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్‌చాగ్నే , నాథన్ లియాన్ , మిచెల్ మార్ష్ , గ్లెన్ మాక్స్‌వెల్ , లాన్స్ మోరిస్ , జై రిచర్డ్‌సన్ , మాట్ షార్ట్ , స్టీవ్ స్మిత్ , మిచెల్ స్టార్క్ , బ్యూ వెబ్‌స్టర్, ఆడమ్ జంపా

## అప్పుడు కోహ్లీ చేస్తే ఒప్పు.. ఇప్పుడు ఇతను చేస్తే తప్పా..! ఇదెక్కడి న్యాయం?




ఐపీఎల్ మ్యాచ్ లో లక్నో బౌలర్ దిగ్వేశ్, పంజాబ్ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్యను ఔట్ చేసిన తర్వాత నోట్ బుక్ సెలబ్రేషన్ చేశాడు. ఇది 2017లో విరాట్ కోహ్లీ, కెస్రిక్ విలియమ్స్ మధ్య జరిగిన సంఘటనను గుర్తు చేసింది. కానీ, దిగ్వేశ్ చర్యపై విమర్శలు వచ్చాయి.ఐపీఎల్ మెల్లమెల్లగా హీట్ ఎక్కుతోంది. మంగళవారం పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ ఇంట్రెస్టింగ్ సీన్ చోటు చేసుకుంది. లక్నో బౌలర్, పంజాబ్ బ్యాటర్‌కు నోట్ బుక్ సెలబ్రేషన్‌తో సెండ్ ఆఫ్ ఇచ్చాడు. ఇది కాస్త వివాదాస్పదమైనప్పటికీ.. క్రికెట్ అంటే ఈ మాత్రం మజా ఉండాలని ఫ్యాన్స్ అంటున్నారు. అసలింతకీ ఏం జరిగిందంటే..? పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేస్తుండగా.. మూడో ఓవర్ లో పంజాబ్ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్యను లక్నో బౌలర్ దిగ్వేశ్ అవుట్ చేశాడు. ఆ తర్వాత ప్రియాంశ్ దగ్గరకు పరుగెత్తుకు వెళ్లి నోట్ బుక్ సెలబ్రేషన్ చేసుకున్నాడు. అతని దగ్గరికి వెళ్లి చేతిపై ఏదో రాస్తున్నట్లు.. అంటే నీ వికెట్‌ను నా ఖాతాలో వేసుకున్నాను అనే అర్థం వచ్చేలా చేతిపై సంతకం చేసి అతడికి చూపించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో కూడా వైరల్ అయింది.కొంతమంది దిగ్వేశ్ చేసుకున్న సెలబ్రేషన్‌పై విమర్శలు చేస్తుంటే.. మరికొంత మంది అప్పుడు కోహ్లీ చేస్తే తప్పు లేదు కానీ, ఇప్పుడు దిగ్వేశ్ చేస్తే తప్పు అనిపిస్తోందా అంటూ అతనికి మద్దతుగా నిలుస్తున్నారు. 2017లో విరాట్ కోహ్లీ ఔట్ అయిన సందర్భంలో కెస్రిక్ విలియమ్స్ నోట్ బుక్, సంతకం సంబరాలు చేసుకున్నాడు. ఆ తర్వాతి మ్యాచులో విలియమ్స్ బౌలింగ్‌లోనే వరుసగా బౌండరీలు బాదాడు కోహ్లీ. అప్పుడు తాను కూడా 'సంతకం' సెలబ్రేషన్స్‌ను తిరిగి ఇచ్చాడు. ఆ సీన్స్ చాలా అగ్రెసివ్‌గా ఉంటాయి. ఇప్పటికీ భారత క్రికెట్ అభిమానులకు ఆ సీన్స్ చూస్తే గూస్‌బమ్స్ వస్తాయి. అయితే.. అప్పుడు కోహ్లీ చేసింది, ఇప్పుడు దిగ్వేశ్ చేసింది సేమ్ సెలబ్రేషన్ అయినా.. రెండింటికి చాలా తేడా ఉంది.అప్పుడు వెస్టిండీస్ బౌలర్ ముందుగా కవ్విస్తే.. ఆ తర్వాత కోహ్లీ బదులిచ్చాడు. కానీ, ఇక్కడ దిగ్వేశ్, ప్రియాంశ్ ఆర్య ఏమి అనకపోయినా.. అతని దగ్గరికి వెళ్లి మరీ ఇలా చేయడం కాస్త అతిగా అనిపిస్తోందని క్రికెట్ నిపుణులు అంటున్నారు. ఈ విషయంపై భారత దిగ్గజ మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ మాట్లాడుతూ.. కోహ్లీ అలా చేయడంలో అర్థం ఉందని, కానీ దిగ్వేశ్ అలా చేయడంలో ఎటువంటి అర్థం లేదనిపిస్తోందని పేర్కొన్నాడు. ఎందుకంటే వరుసగా 5 బంతులు డాట్స్‌గా వేసి, ఆ తర్వాత చివరి బంతికి వికెట్ పడినప్పుడు ఇలాంటి సంబరాలు చేసుకోవడంలో ఎటువంటి అర్థం లేదు అని అన్నాడు. కాగా, ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ కూడా దిగ్వేశ్ చర్యకు గానూ అతడి మ్యాచులో ఫీజులో 25 శాతం కోత పెట్టడంతో పాటు ఓ డిమెరిట్ పాయింట్ విధించింది.

## తాను ముంబైకి కెప్టెన్‌గా ఉన్నప్పుడు.. ఇప్పుడు వచ్చిన మార్పులపై రోహిత్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్




రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్‌లో తన కొత్త పాత్రను, కెప్టెన్సీ మారిన తర్వాత జరిగిన మార్పులను వివరించాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ కు ట్రోఫీ అందించడం తన లక్ష్యమని, యువ ఆటగాళ్ళతో కలిసి ఆడటానికి ఉత్సాహంగా ఉన్నట్లు తెలిపాడు.ముంబై ఇండియన్స్‌కు పెద్ద దిక్కలాంటి రోహిత్ శర్మ.. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు తన స్థాయికి తగ్గ బ్యాటింగ్ చేయలేదు. గతంలో కెప్టెన్‌గా ముంబైకి ఏకంగా ఐదు ట్రోఫీలు అందించిన రోహిత్.. ప్రస్తుతం కేవలం ఆటగాడిగా మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 సీజన్ కంటే ముందు గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చిన హార్దిక్ పాండ్యాకు ముంబై మేనేజ్‌మెంట్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. రోహిత్‌ను తప్పించి.. పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడంపై జరిగిన రచ్చ గురించి అందరికీ తెలిసిందే. కానీ, ఈ సీజన్‌కు వచ్చేసరికి పరిస్థితుల్లో కాస్త మార్పు వచ్చింది.. ముంబై ఫ్యాన్స్ పాండ్యాను కెప్టెన్‌గా యాక్సెప్ట్ చేశారు. అయితే.. తాను కెప్టెన్‌గా ఉన్నప్పుడు, ఇప్పుడు ఎలాంటి మార్పులు జరిగాయో తాజాగా రోహిత్ శర్మ వివరించాడు.హిట్‌మ్యాన్ మాట్లాడుతూ.. టీమ్‌లోకి నేను వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు పరిస్థితులు స్పష్టంగా మారిపోయాయి. గతంలో నేను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేవాడిని, ఇప్పుడు ఓపెనర్‌గా ఆడుతున్నాను. గతంలో నేను కెప్టెన్‌ని, ఇప్పుడు కాదు. నాతో కలిసి ఆడిన వారు కొందరు ఇప్పుడు కోచ్‌లుగా మారారు. ఎన్ని మారిన మైండ్‌సెట్ అలానే ఉంది. ఈ టీమ్ కోసం నేను చేయాలనుకుంటున్నది మారలేదు. మ్యాచ్‌లు గెలవడం, ముంబైకి ట్రోఫీ అందించడం ఇదే నాకు ముఖ్యం. ఎంఐలో ట్రెంట్ బౌల్ట్ లాంటి ఎక్స్‌పీరియన్స్డ్ ప్లేయర్లు ఉన్నారు.

న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ ఉన్నాడు, ఎక్స్‌పీరియన్స్, క్లాస్ రెండు అతని వద్ద ఉన్నాయి. విల్ జాక్స్, రీస్ టోప్లీ వంటి ఆటగాళ్ళలో టీమ్ వైవిధ్యం కనిపిస్తోంది.ర్యాన్ రికెల్టన్ లాంటి యంగ్ టాలెంటెడ్ ప్లేయర్ ఉన్నాడు. ఇలా టీమ్‌లోని ప్రతి ఆటగాడు ఏదో ఒక విధంగా జట్టుకు ఉపయోగపడుతున్నారు. పైగా టీమ్‌లో చాలామంది యంగ్ ఇండియన్ టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. వారితో కలిసి మరింత క్రికెట్ ఆడేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ప్రస్తుతం నా టార్గెట్ ఒక్కటే టాటా ఐపిఎల్ ట్రోఫీని గెలుచుకోవడం, ముంబై ఇండియన్స్‌కు కీర్తిని తిరిగి తీసుకురావడం అంటూ రోహిత్ శర్మ పేర్కొన్నాడు. కాగా ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ తమ తొలి మూడు మ్యాచ్‌ల్లో ఒక్కటి మాత్రమే గెలిచింది. ఇలాంటి స్టార్ట్ ముంబైకి కొత్తేమి కాదు. పలు సీజన్స్‌లో వరుస ఓటములు ఎదురైన తర్వాత కూడా ముంబై ఇండియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది.

## రోహిత్, కోహ్లీ కాదు భయ్యా..!

### రాసిపెట్టుకో ఈసారి ఆ పిచ్చోడిది ఊహకందని ఊచకోత




ధోని, కోహ్లీ, రోహిత్ శర్మలు కాదు.. ఇప్పుడు ఐపీఎల్‌లో మరో చేజ్ మాస్టర్, అలాగే విన్నింగ్ కెప్టెన్ మరొక ప్లేయర్ అవతారమెత్తాడు. అతడు మరెవరో కాదు పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్.. వరుసగా 6 మ్యాచ్‌లలో విజయాలు అందుకుని.. ఈసారి ట్రోఫీ కొట్టేదాకా ఆగేలా లేడు.ఐపీఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌ను తలకిందులు చేసింది. ఇప్పటిదాకా ట్రోఫీ గెలవని ఆర్సీబీ, పంజాబ్, ఢిల్లీ జట్లు టాప్ 3 స్థానాల్లో నిలిచాయి. మరీ ముఖ్యంగా మెగా వేలంలో అత్యధిక ధర పలికిన శ్రేయాస్ అయ్యర్.. ప్రస్తుత పంజాబ్ కెప్టెన్ ఊహకందని ఊచకోతకు తెరలేపాడు. జట్టుకు వరుస విజయాలు అందించడమే కాదు.. గతేడాది కేకేఆర్‌కు 4 విజయాలు.. ఇప్పుడు పంజాబ్‌కు 2 విజయాలతో డబుల్ హ్యాట్రిక్ విన్స్ సొంతం చేసుకున్నాడు. అలాగే ఐపీఎల్‌లో అత్యధిక విన్ పర్సంటేజీ సాధించిన మూడో కెప్టెన్‌గా నిలిచాడు. ఇప్పటివరకు ఆయన 72 మ్యాచ్‌లకు సారధ్యం వహించి 55.55 శాతం విజయాలు సాధించారు. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ(55.06%) రికార్డును ఆయన అధిగమించారు. ఈ జాబితాలో ధోని(58.84%) అగ్రస్థానంలో ఉన్నారు. ఆ తర్వాత సచిన్(58.82%) కొనసాగుతున్నారు.ఇదొక్కటే కాదు.. రూ. 26.75 కోట్లకు తగ్గట్టుగా.. ఓ వైపు కెప్టెన్సీ చేస్తూ, మరోవైపు కోహ్లీ వారసత్వాన్ని తీసుకుని కొత్త చేజ్ మాస్టర్ అవతారమెత్తాడు శ్రేయాస్ అయ్యర్. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్(52)తో కలిపి 2023 నుంచి ఐపీఎల్‌లో 6సార్లు చేజింగ్ చేస్తూ నాటౌట్‌గా నిలిచాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ వరుసగా రెండు విజయాలు అందుకుంది. ఈ జట్టులో ఎక్కువ మంది స్వదేశీ ఆటగాళ్ళే ఉండటం విశేషం. ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్ సిమ్రాన్ సింగ్, శ్రేయాస్ అయ్యర్, నేహాళ్ వధేరా, శశాంక్ సింగ్ బ్యాటింగ్‌లో రాణిస్తూ.. జట్టుకు అద్భుత విజయాలు అందిస్తున్నారు. అటు పంజాబ్ బెంచ్ కూడా స్ట్రాంగ్‌గా ఉండటం విశేషం. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం అందుకుని పంజాబ్ కింగ్స్ పాయింట్స్ పట్టికలో టాప్ 2లోకి దూసుకొచ్చింది. ఆడిన రెండు మ్యాచ్‌లలో గెలిచి 4 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. అలాగే తమ నెట్ రన్‌రేట్‌ను కూడా స్ట్రాంగ్ చేసుకుంది. ఆర్సీబీ కూడా బ్యాక్ టూ బ్యాక్ విజయాలతో టాప్‌లో కొనసాగుతోంది. ఇక మూడో స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఉంది. కాగా,. ఈ మూడు జట్లు ఇప్పటివరకూ జరిగిన 18 సీజన్లలో ట్రోఫీ గెలవలేకపోయాయి.

## రోహిత్‌పై పగ తీర్చుకున్న సిరాజ్.. భయంతో వణికిపోతున్న ఆర్సీబీ! ఎందుకంటే..?




ఐపీఎల్ 2025లో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో తొలి మ్యాచ్ ఆడుతోంది. సిరాజ్‌ను ఆర్సీబీ రిటైన్ చేసుకోకపోవడంతో, అతను ఆర్సీబీపై ప్రతీకారం తీర్చుకోవచ్చనే భయం ఆర్సీబీ అభిమానులను వెంటాడుతోంది. సిరాజ్ ఇటీవల ముంబైతో మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన చేశాడు, ముఖ్యంగా రోహిత్ శర్మను అవుట్ చేశాడు. ఐపీఎల్ 2025లో భాగంగా భారీ ఫ్యాన్ బేస్ ఉన్న ఆర్సీబీ తమ డెన్‌లో తొలి మ్యాచ్ ఆడనుంది. బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది ఆర్సీబీ. ఈ సీజన్‌లో హోం గ్రౌండ్‌లో ఆర్సీబీకి ఇదే తొలి మ్యాచ్ కావడంతో ఇంట్రెస్టింగ్‌గా మారింది. కేకేఆర్‌ను ఈడెన్ గార్డెన్స్‌లో, చెన్నైని చెపాక్‌లో మట్టికరిపించిన ఆర్సీబీ సూపర్ జోష్‌లో ఉంది. ఇక సొంత మైదానంలో అభిమానుల మధ్య ఆర్సీబీ ఎలా చెలరేగిపోతుందో అని ఆర్సీబీ ఫ్యాన్స్ అంతా ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ సూపర్ స్ట్రాంగ్‌గా, హాట్ ఫేవరేట్‌గా కనిపిస్తున్నప్పటికీ ఓ భయం మాత్రం ఆర్సీబీని వెంటాడుతోంది. ఆ భయం పేరు సిరాజ్. అదేంటి.. సిరాజ్ మాజీ ఆర్సీబీ ప్లేయర్ కాదా? అతన్ని కావాలని వదిలించుకున్నార కదా? అతనికి ఆర్సీబీ ఎందుకు భయపడుతుంది అని మీకు డౌట్ రావొచ్చు.అందుకోసం రీసెంట్‌గా మార్చి 29న ముంబై ఇండియన్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ను ఓ సారి గమనిస్తే.. సిరాజ్ సూపర్‌గా బౌలింగ్ చేశాడు. ఏకంగా హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ, డేంజరస్ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్‌లను క్లీన్ బౌల్డ్ చేశాడు. అందులో ముఖ్యంగా రోహిత్‌ను ఫస్ట్ ఓవర్‌లోనే అవుట్ చేయడం సెన్సేషన్‌గా మారింది. ఎందుకంటే.. సిరాజ్‌ను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎందుకు ఎంపిక చేయలేదనే ప్రశ్నకు టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ సమాధానం ఇస్తూ.. సిరాజ్ కొత్త బాల్‌తో ఉన్నంత ఎఫెక్టీవ్‌గా ఓల్డ్ బాల్‌తో ఉండటం లేదంటూ పేర్కొన్నాడు. ఒక రకంగా సిరాజ్ స్కిల్‌పై రోహిత్ వేలెత్తి చూపించాడు. రోహిత్ చెప్పిన మాట ఏ బౌలర్ మనసునైనా గాయపరుస్తుంది. ఇక అగ్రెసివ్ బౌలర్‌గా పేరు తెచ్చుకున్న సిరాజ్, వన్డేలో వరల్డ్ నంబర్ వన్ బౌలర్‌గా ఉండి, సొంత కెప్టెన్ నుంచి ఇలాంటి మాట వింటే కడుపు మండిపోదా? ఆ మంటను ముంబైతో మ్యాచ్‌లో చూపించాడు.తొలి ఓవర్‌లో రోహిత్‌ను సూపర్ డెలవరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. సిరాజ్ వేసిన బాల్ ఆడేందుకు రోహిత్ వద్ద అస్సలు సమాధానమే లేదు. అది చూసిన తర్వాత.. సోషల్ మీడియాలో సిరాజ్ వైరల్ అయిపోయాడు. గతంలో రోహిత్ సిరాజ్ గురించి చేసిన కామెంట్ వీడియో, అతని బౌలింగ్‌లో బౌల్డ్ అయిన వీడియో పక్కపక్కన పెట్టి.. ఓల్డ్ బాల్‌తో తర్వాత ముందు కొత్త బాల్‌తో సిరాజ్ బౌలింగ్‌లో సర్వైవ్ అవ్వు అంటూ రోహిత్‌పై సెటైర్లు కురిపించారు నెటిజన్లు. అంతకంటే ముందు ఈ సీజన్‌లో పంజాబ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో సిరాజ్ 4 ఓవర్లలో 54 పరుగులిచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేదు. కానీ, నెక్ట్స్ మ్యాచ్ ముంబైతో అనగానే తన బెస్ట్‌ను ఇచ్చిపడేశాడు. ముంబైతో మ్యాచ్‌లో సిరాజ్‌లో కోపం, కసి రెండు కనిపించాయి. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయకపోగా, తన బౌలింగ్‌ను క్వశ్చన్ చేస్తావా అంటూ రోహిత్‌పై అతను పగతీర్చుకున్నట్లు కనిపించాడు.ఇప్పుడు ఆర్సీబీపై కూడా అలాంటి కసినే చూపిస్తాడేమో అని కొంతమంది ఫ్యాన్స్ భయపడుతున్నారు. చాలా ఏళ్లుగా ఆర్సీబీకి నమ్మిన బంటులా ఉంటూ, తన పీక్ టైమ్‌లో వేరే టీమ్స్ నుంచి పెద్ద పెద్ద ఆఫర్లు వచ్చినా, వేలంలోకి వెళ్తే భారీ ధర దక్కుతుందని తెలిసినా కూడా ఆర్సీబీ, కోహ్లీపై ఉన్న ప్రేమతో అందులోనే ఉండిపోయాడు. అంత లాయల్టీ చూపించినా కూడా ఆర్సీబీ తనను రిటేన్ చేసుకోకపోగా, ఆక్షన్‌లో కనీసం బిడ్ వేయకపోవడం సిరాజ్‌ను కచ్చితంగా బాధపెట్టి ఉంటుంది. ఆ బాధను ఆర్సీబీతో మ్యాచ్‌లో సిరాజ్ చూపించే ఛాన్స్ ఉంది. రోహిత్‌ను టార్గెట్ చేసి అవుట్ చేసినట్లు, కోహ్లీని ఎక్కడ అవుట్ చేస్తాడో, ఆర్సీబీని ఎక్కడ దెబ్బ కొడతాడో అని ఆర్సీబీ ఫ్యాన్స్ కాసింత భయపడుతున్నారు. ఎందుకంటే.. బలంతో కొట్టే దెబ్బకంటే.. బాధతో కొట్టే దెబ్బకు పవర్ ఎక్కువగా ఉంటుంది. మరి తనను కాదనుకున్న ఆర్సీబీపై సిరాజ్ ఎలాంటి ప్రదర్శన చేస్తాడో చూడాలి.




# బిజినెస్

# రూపాయల్లో వాణిజ్యానికి పలు దేశాల ఆసక్తి : పీయూష్ గోయల్



దిల్లీ: అనేక దేశాలు భారత్‌తో రూపాయల్లో వాణిజ్యం చేసేందుకు ఆసక్తిగా ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. బంగ్లాదేశ్, శ్రీలంక సహా గల్ఫ్ ప్రాంతంలోని దేశాలు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. తద్వారా లావాదేవీల ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. భారత అంతర్జాతీయ వాణిజ్యంలో ఇదొక మైలురాయిగా మారుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు. రూపాయల్లో వాణిజ్యం విషయమై భారత్‌తో ఇప్పటికే బంగ్లాదేశ్, శ్రీలంక చర్చలు జరుపుతున్నాయని గోయల్ వెల్లడించారు. కొన్ని గల్ఫ్ దేశాలు సైతం ఆ దిశగా ఆసక్తి వ్యక్తం చేశాయన్నారు.

సింగపూర్ ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభించిందని చెప్పారు. దీని ప్రయోజనాలు తెలియడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఆ తర్వాత అభివృద్ధి చెందిన దేశాలూ ముందుకువస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. దేశీయ కరెన్సీల్లో వ్యాపారం వల్ల ఉన్న ప్రయోజనాలు ఇతర దేశాలకు క్రమంగా తెలిసొస్తోందన్నారు. ఇతర కరెన్సీల్లో వాణిజ్యం వల్ల విదేశీ మారకానికి డిమాండ్ పెరుగుతుందని గోయల్ వివరించారు. తద్వారా డబ్బు మార్చుకోవడానికి అధికంగా వెచ్చించాల్సి వస్తుందన్నారు. ఇది లావాదేవీల ఖర్చును పెంచేస్తుందని చెప్పారు. పైగా డబ్బు మార్పిడికి సమయం పడుతుందని తెలిపారు. ఈనేపథ్యంలో స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం ఎంతో ఉపయోగకరమన్నారు. అయితే, దీని అమలు సమయంతో కూడుకున్న వ్యవహారమని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకుల స్థాయిలో వ్యవస్థను ఏర్పాటుచేయాల్సి ఉంటుందన్నారు. దాన్ని ఎగుమతి, దిగుమతిదారులు ఆమోదించి, అమలుచేయాలన్నారు. ఈనేపథ్యంలో రూపాయల్లో వాణిజ్యం ఒకసారి ప్రారంభమైతే.. అది వెంటనే ఊపందుకుంటుందని వివరించారు. ఇతర కరెన్సీలతో పోలిస్తే భారత రూపాయి స్థిరంగా ఉందని గోయల్ గుర్తుచేశారు. ఇది కూడా పలు దేశాల ఆసక్తికి కారణమని తెలిపారు. మరోవైపు డాలర్ల కొరత ఉన్న దేశాలకూ ఇది ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నేపాల్, భూటాన్ వంటి పొరుగు దేశాలతో భారత్ తొలుత రూపాయల్లో వ్యాపారాన్ని ప్రారంభించింది. రష్యాతోనూ ఆ దిశగా ఏర్పాట్లు చేసుకుంది. మన రూపాయిని శ్రీలంక తమ విదేశీ కరెన్సీ జాబితాలో చేర్చింది. భారత్ తొలుత ముడి చమురు కోసం యూఏఈకి రూపాయల్లో చెల్లింపులు చేసింది. అప్పటినుంచి మన కరెన్సీని అంతర్జాతీయీకరించడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఆ మేరకు విదేశీ వాణిజ్య విధానంలో మార్పులు చేసింది.

## సుప్రీం తీర్పు ఎఫెక్ట్.. ఎస్‌బీఐ షేర్ విలువ పతనం!

ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి అదనపు సమయం ఇచ్చేది లేదని భారతీయ స్టేట్ బ్యాంకుకు సుప్రీం కోర్టు స్పష్టం చేయడం సదరు బ్యాంకు షేర్ల విక్రయాలపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. ఉదయం నుంచి ఎస్‌బీఐ షేర్ల అమ్మకాల జోరు కొనసాగుతోంది. ఈ క్రమంలో షేర్ ధర మధ్యాహ్నం ఒంటిగంట వరకు 2శాతం క్షీణించింది. సోమవారం ఉదయం రూ.788.5 ధరతో ప్రారంభమైన షేర్.. మధ్యాహ్నానికి రూ.16 కోల్పోయింది. ప్రస్తుతం రూ. 772 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒకేరోజు ఈస్థాయిలో పడిపోవడం ఫిబ్రవరి 12 తర్వాత ఇదే తొలిసారి అని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించేందుకు ఎస్‌బీఐ అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చుతూ.. మార్చి 12లోగా విరాళాల వివరాలు ఎన్నికల సంఘానికి వెల్లడించాల్సిందేనని ఆదేశించింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా వెల్లడించాలని ఈసీని ఆదేశించింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరణకు గురికావడం షేర్ విలువపై ప్రభావం చూపినట్లు కనిపిస్తోంది.




## ఎయిర్‌టెల్‌లో 2 ప్రీపెయిడ్ ప్లాన్ల ధర పెంపు




ప్రముఖ దేశీయ టెలికాం సంస్థ భారత ఎయిర్‌టెల్ రెండు ప్రీపెయిడ్ ప్లాన్ల ధరలను పెంచింది. ఒక్కో యూజర్‌పై వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవటంలో భాగంగానే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రూ.118, రూ.289 ప్లాన్ల ధరలు ఇప్పుడు వరుసగా రూ.129, రూ.329కి చేరాయి. ఈ మేరకు ఎయిర్‌టెల్ వెబ్‌సైటు, మొబైల్ యాప్‌లో మార్పులు చేశారు. రూ.129 ప్లాన్..ఎయిర్‌టెల్ రూ.129 ప్లాన్ ఓ డేటా వోచర్. 12 జీబీ డేటా లభిస్తుంది. దీని కాలపరిమితి బేస్ ప్లాన్ గడువుతో ముగుస్తుంది. కావాలంటే ఒక్క రోజులోనైనా ఈ డేటా మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇంతకు మించి ఈ ప్లాన్‌లో ఇతర ప్రయోజనాలేమీ లేవు. ధరలు పెంచటంతో ఒక్కో జీబీపై వెచ్చించే మొత్తం రూ.9.83 నుంచి రూ.10.75కు చేరింది. రూ.329 ప్లాన్..గతంలో ఈ ప్లాన్ ధర రూ.289. దీని వ్యాలిడిటీ 35 రోజులు. 4జీబీ డేటా లభిస్తుంది. అపరిమిత వాయిస్ కాలింగ్, 300 ఎసెమ్మెస్‌లు వస్తాయి. ఎలాంటి అదనపు ఛార్జీ లేకుండానే అపోలో 24/7 సర్కిల్ సబ్‌స్క్రిప్షన్, ఉచిత హలోట్యూన్స్, వింక్ మ్యూజిక్ వంటి ఎయిర్‌టెల్ థ్యాంక్స్ ప్రయోజనాలు లభిస్తాయి. తాజా ధర సవరణతో ఒక్కో రోజు ఈ ప్లాన్‌పై వెచ్చించే మొత్తం రూ.8.25 నుంచి రూ.9.4కు చేరింది. డేటా విరివిగా అవసరం ఉండేవారికి ఈ ప్లాన్ సరిపోదు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రోజంతా కాఫీ తాగితే గుండెకు ముప్పు..? శాస్త్రవేత్తలు ఏం చెబుతున్నారో తెలుసా..?



కాఫీ ప్రియులందరికీ ఇది నిజంగా మంచి వార్త. తాజాగా జరిగిన పరిశోధనల్లో కాఫీ తాగడం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా పనిచేస్తుందని అలాగే దీర్ఘకాల జీవనాన్ని ప్రోత్సహించడంలో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే ఎంత కాఫీ తాగుతున్నామనే విషయం కన్నా దాన్ని ఎప్పుడు తాగుతున్నామనే అంశం మరింత ప్రాధాన్యతను కలిగి ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం కాఫీ తాగే అలవాటు ఉన్నవారికి గుండెజబ్బులతో మరణించే ముప్పు తక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. ఉదయాన్నే కాఫీ తీసుకునేవారికి మాత్రమే గుండె సంబంధిత వ్యాధుల ముప్పు 31 శాతం వరకు తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. అయితే రోజంతా అనేకసార్లు కాఫీ తాగేవారిలో ఇటువంటి ప్రయోజనాలు కనిపించలేదని అధ్యయనం స్పష్టం చేసింది. యూఎస్ నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేషన్ సర్వే ద్వారా దాదాపు పదేళ్ల పాటు 40,725 మంది ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. వారి ఆహారపు అలవాట్లను విశ్లేషించి కాఫీ తాగడం ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని అంచనా వేశారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యలతో పాటు మరణానికి దారితీసే ఇతర కారణాలను పరిశీలించారు. అధ్యయనంలో మధ్యాహ్నం లేదా సాయంత్రం కాఫీ తీసుకోవడం జీవ గడియారాన్ని (సర్కేడియన్ రిథమ్) భంగం చేసే అవకాశముందని.. దీనివల్ల మెలటోనిన్ వంటి హార్మోన్ల స్థాయిలు మారిపోతాయని వెల్లడించారు. ఇది రక్తపోటును పెంచడం, గుండె సంబంధిత సమస్యలు, శరీరంలో వాపు ఏర్పడేలా చేయడం వంటి ప్రతికూల ప్రభావాలను కలిగించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి కాఫీ తాగే అలవాటు ఉన్నవారు దాన్ని ఉదయాన్నే తీసుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. రోజంతా అనేకసార్లు కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదని చెప్పలేమని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే, కాఫీని మితంగా తీసుకోవడం, ముఖ్యంగా ఉదయం పూటే తాగే అలవాటు చేసుకోవడం ఉత్తమమని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

## గుండెపోటుకు దివ్యౌషధం ఈ చిన్ని విత్తనాలు..!



ఈ విత్తనాలను సలాడ్లు, జ్యూస్‌లపై చల్లుకుని కూడా తింటారు.. దీన్ని నీటిలో నానబెట్టి తాగడం చాలా మంచిది. జనపనార గింజలు తినడం వల్ల కడుపు సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఇది ప్రాణాంతక గుండె సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డ్రైఫ్రూట్స్ అంటే బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష, పిస్తాపప్పులు మాత్రమే అని అనుకుంటే పొరపాటే కానీ కాలం గడిచేకొద్దీ, అనేక కొత్త రకాల డ్రై ఫ్రూట్స్, నట్స్ మార్కెట్లో అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పుడు, మరో కొత్త రకం విత్తనం ఆ జాబితాలో చేరింది. అవి జనపనార విత్తనాలు. జనపనార గింజల్లో ఫైబర్, ప్రోటీన్, ఒమేగా 3, ఒమేగా 6 కొవ్వు ఆమ్లాలు, పొటాషియం, భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం, సల్ఫర్, ఇనుము, జింక్, సోడియం, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ విత్తనాలను సలాడ్లు, జ్యూస్‌లపై చల్లుకుని కూడా తింటారు.. దీన్ని నీటిలో నానబెట్టి తాగడం చాలా మంచిది. జనపనార గింజలు తినడం వల్ల కడుపు సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు. జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఇది ప్రాణాంతక గుండె సమస్యలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రోగనిరోధక శక్తి బలంగా ఉంటే, సీజనల్ వ్యాధులు దాడి చేయవు. ఈ విత్తనాలను తినడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు బాగా తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా జనపనార గింజలు తినడం వల్ల కీళ్ల నొప్పులను నివారించవచ్చు.

## ప్రతి రోజూ పెరుగు తింటున్నారా.. ? అయితే, ఈ విషయాలు తప్పక తెలుసుకోండి!



పెరుగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు పదే పదే చెబుతున్నారు. అలాంటి పెరుగును కొందరు ఇష్టంగా తింటూ ఉంటారు. మరికొందరు పెరుగు వాసనకు కూడా దూరంగా ఉంటుంటారు. వేసవిలో పెరుగు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని చల్లబరచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి డీహైడ్రేషన్‌ను నివారించడానికి పెరుగు ఎంతగానో సహాయపడుతుంది. పెరుగు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో వివరంగా తెలుసుకుందాం... పెరుగులో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను బలంగా ఉంచడానికి అవసరం. దాంతో పాటు ప్రోటీన్ సైతం పుష్కలంగా ఉంటుంది. ప్రోటీన్ కండరాలను నిర్మించడానికి, మరమ్మతు చేయడానికి అవసరం. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే ప్రత్యక్ష బ్యాక్టీరియా. పెరుగులో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను బలంగా ఉంచడానికి అవసరం. దాంతో పాటు ప్రోటీన్ సైతం పుష్కలంగా ఉంటుంది. ప్రోటీన్ కండరాలను నిర్మించడానికి, మరమ్మతు చేయడానికి అవసరం. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే ప్రత్యక్ష బ్యాక్టీరియా. వేసవిలో పెరుగు తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇది శరీరాన్ని వేడి నుండి రక్షించడానికి సహాయపడుతుంది. పెరుగులో విటమిన్ బి12, రిబోఫ్లావిన్ భాస్వరం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉన్నాయి. పెరుగులో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. వేసవిలో పెరుగు తినడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇది శరీరాన్ని వేడి నుండి రక్షించడానికి సహాయపడుతుంది. పెరుగులో విటమిన్ బి12, రిబోఫ్లావిన్ భాస్వరం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉన్నాయి. పెరుగులో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. పెరుగులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది డీహైడ్రేషన్‌ను నివారించడానికి సహాయపడుతుంది. పెరుగు చర్మాన్ని తేమగా ఉంచడానికి, సూర్యరశ్మి నుండి రక్షించడానికి సహాయపడుతుంది. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది మలబద్ధకం, ఇతర జీర్ణ సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. పెరుగులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది డీహైడ్రేషన్‌ను నివారించడానికి సహాయపడుతుంది. పెరుగు చర్మాన్ని తేమగా ఉంచడానికి, సూర్యరశ్మి నుండి రక్షించడానికి సహాయపడుతుంది. పెరుగును నేరుగా తింటే కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లేదంటే మజ్జిగ రూపంలో కూడా తీసుకోవచ్చు. లేదంటే, పెరుగును పండ్లతో కలిపి స్మూతీస్ తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చు. పెరుగును సలాడ్లలో ఉపయోగించవచ్చు. పెరుగు చట్నీలు, రైతా రూపంలో కూడా ఉపయోగించవచ్చు. పెరుగును నేరుగా తింటే కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లేదంటే మజ్జిగ రూపంలో కూడా తీసుకోవచ్చు. లేదంటే, పెరుగును పండ్లతో కలిపి స్మూతీస్ తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చు. పెరుగును సలాడ్లలో ఉపయోగించవచ్చు. పెరుగు చట్నీలు, రైతా రూపంలో కూడా ఉపయోగించవచ్చు. అలాగే, వేసవిలో పెరుగు తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు నిపుణులు. పుల్లని పెరుగును తినడం మానుకోండి. రాత్రిపూట పెరుగు తినడం మానుకోవాలని చెబుతున్నారు. అలాగే, పెరుగును మితంగా తీసుకుంటే మంచిది. తాజాగా తోడుకున్న పెరుగును మాత్రమే తినండి. అలాగే, వేసవిలో పెరుగు తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు నిపుణులు. పుల్లని పెరుగును తినడం మానుకోండి. రాత్రిపూట పెరుగు తినడం మానుకోవాలని చెబుతున్నారు. అలాగే, పెరుగును మితంగా తీసుకుంటే మంచిది. తాజాగా తోడుకున్న పెరుగును మాత్రమే తినండి.

# దేవర2పై ఇంట్రెస్ట్‌ను పెంచిన ఎన్టీఆర్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా దేవర1. గతేడాది సెప్టెంబరులో రిలీజైన ఈ సినిమా మంచి హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కూడా దేవర మంచి కలెక్షన్లను రాబట్టింది. ఇదిలా ఉంటే రీసెంట్ గా ఈ సినిమా జపాన్ లో రిలీజైన విషయం తెలిసిందే. దేవర జపాన్ లో రిలీజవుతున్న సందర్భంగా హీరో ఎన్టీఆర్, కొరటాల శివ జపాన్ వెళ్లి దేవర ప్రమోషన్స్ లో పాల్గొన్నారు. సినిమా ప్రీమియర్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ అక్కడి మీడియాతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ కు దేవర2కు సంబంధించిన ప్రశ్న ఎదురైంది. దేవర చాలా పెద్ద కథ అని, దేవర1 అందులో సగం మాత్రమేనని, నెక్ట్స్ పార్ట్ చాలా అద్భుతంగా ఉండబోతుందని ఎన్టీఆర్ చెప్పాడు. దేవర1లో అందరూ దేవర గురించి చాలా తెలుసుకున్నారు. కానీ ఈసారి వర తో పాటూ దేవరకు అసలు ఏం జరిగిందో తెలుసుకుంటారని చెప్పాడు ఎన్టీఆర్. ఆల్రెడీ దేవర2 కు సంబంధించిన స్క్రిప్ట్ ఆల్మోస్ట్ కంప్లీట్ అయిందని, 2026 ఫస్టాఫ్ లో దేవర2 సెట్స్ పైకి వెళ్లనుందని ఎన్టీఆర్ తెలిపాడు. అంటే ఈ లోపు ఎన్టీఆర్ తను ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేయాల్సి ఉందన్నమాట. యువ సుధ ఆర్ట్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించనున్న ఈ సినిమా చాలా గొప్ప మూవీ అవుతుందనే నమ్మకముందని ఎన్టీఆర్ చెప్తున్నాడు. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించనున్న ఈ మూవీలో సైఫ్ అలీఖాన్ తో పాటూ బాబీ డియోల్ కూడా విలన్ పాత్ర చేయనున్నాడని అంటున్నారు. దేవర2కు కూడా అనిరుధ్ సంగీతం అందిస్తాడు. ఇప్పటికే హృతిక్ రోషన్ తో కలిసి వార్2 చేసిన ఎన్టీఆర్, ఇప్పుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్టైనర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రశాంత్ నీల్ సినిమా ఆల్రెడీ సెట్స్ పైకి వెళ్లి షూటింగ్ జరుపుకుంటుంది. వచ్చే ఏడాది సంక్రాంతికి నీల్- ఎన్టీఆర్ సినిమా రిలీజ్ కానుండగా, ఈ ఇయర్ నవంబర్ ఎండింగ్ కు షూటింగ్ పూర్తి చేసి సినిమా రిలీజయ్యాక దేవర2 ను సెట్స్ పైకి తీసుకెళ్లాలని ప్లాన్ చేసుకున్నాడు ఎన్టీఆర్.

# చీరలో చూసి వాళ్లు వెక్కిరించేవాళ్లు: విశ్వక్ సేన్



టాలీవుడ్ లో టాలెంటెడ్ హీరోగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్. తను హీరోగా నటించిన లైలా సినిమా మరో రెండ్రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన విశ్వక్, లైలా గురించి కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఆర్టిస్ట్ గా ప్రతీ నటుడికీ కొన్ని పాత్రలు చేయాలనుంటుందని, ఆడియన్స్ కొత్త కథలను, కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తున్నారని, దానికి తోడు ఈ జానర్ లో సినిమా వచ్చి 20 ఏళ్లు దాటిపోతుందని ఈ జనరేషన్ లో ఓ హీరో లేడీ గెటప్ వేయడం జరగలేదని, ఆ లోటును తీర్చడానికే లైలా సినిమా చేశానని విశ్వక్ తెలిపాడు. లేడీ గెటప్ లోకి మారడానికి రోజూ రెండున్నర గంటల టైమ్ పట్టేదని, తన టీమ్ నుంచి మేకప్ ఆర్టిస్ట్ వరకు ఎవరూ ఈ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదని, అందుకే లైలా పాత్ర చాలా నేచురల్ గా వచ్చిందని విశ్వక్ తెలిపాడు. లేడీ గెటప్ లో చీర కట్టుకుని, హై హీల్స్ వేసుకుని యాక్షన్ సీన్స్ చేయడం చాలా కష్టమనిపించిందని విశ్వక్ చెప్పాడు. సినిమాలో లైలా పాత్ర ఎక్కువ హైలైట్ అయినప్పటికీ రెండో క్యారెక్టర్ అయిన సోనూ మోడల్ అందరినీ ఎంటర్టైన్ చేస్తుందని, ఫస్టాఫ్ లో సోనూ మోడల్ లైఫ్ స్టైల్ ను చాలా మంది ఎంజాయ్ చేస్తారని చెప్పాడు. లైలా గెటప్ ను తన ఇంట్లో వాళ్లు చూసి తెగ నవ్వుతూ వెక్కిరించే వాళ్లని, తన అత్త, అమ్మ చీరలు మ్యాచింగ్ చీరలు కట్టుకుని వచ్చి మరీ ఏడిపించేవారని విశ్వక్ అన్నాడు. తాను ఏ కథ వినేటప్పుడైనా సీరియస్ మోడ్ లో వింటానని, కానీ ఈ కథ విన్నంతసేపూ నవ్వుకుంటూనే ఉన్నానని చెప్పిన విశ్వక్, ఆ ఎంటర్టైన్మెంట్ ను ఆడియన్స్ కు కూడా అందించాలనే ఈ కథను ఓకే చేసినట్టు తెలిపాడు. లైలా పాత్ర తన కెరీర్లోనే గుర్తుండిపోయే సినిమా అవుతుందని విశ్వక్ ఈ సందర్భంగా చెప్పాడు. లైలా గెటప్ మళ్లీ వెయ్యాలనిపిస్తుందని, సినిమాలో సీక్వెల్ కు సంబంధించిన మంచి క్లిఫ్ హ్యాంగ్ సీన్ ఉందని, సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తే సెకండ్ వీక్ లో దాన్ని యాడ్ చేస్తామని చెప్పాడు విశ్వక్. లైలా క్యారెక్టర్ ను తాను చేయగలనని నిర్మాత సాహు ఎంతో నమ్మాడని, బడ్జెట్ గురించి ఏ విషయంలో రాజీ పడకుండా ఖర్చు పెట్టాడని, ఫ్యూచర్ లో కూడా తమ జర్నీ ఇలాగే కొనసాగుతుందని విశ్వక్ చెప్పాడు.



# సమంత ఏం చేసినా అదో న్యూసే..!

స్టార్ హీరోయిన్ సమంత ఏం చేసినా సరే మీడియా దాన్ని భూతద్దంలో పెట్టి చూడటం అలవాటుగా మారింది. అక్కినేని ఫ్యామిలీతో దూరమైన దగ్గర నుంచి ఆమె మీద మీడియా స్పెషల్ ఫోకస్ చేస్తుంది. ఇక ఈమధ్య తనకు వచ్చిన మయోసైటిస్ వ్యాధి గురించి ఆమె పొందుతున్న ట్రీట్ మెంట్ గురించి కూడా సమంత మీద రకరకాల వార్తలు రాశారు. అయితే వాటినన్నిటినీ జస్ట్ సింపుల్ గా తన స్మైల్ తో ఆన్సర్ ఇచ్చింది సమంత. తన మీద ఎన్ని వార్తలు రాసినా తనకు ఏమీ జరగదని సమంత స్ట్రాంగ్ గా ఉంటుంది. ఇక లేటెస్ట్ గా సమంత బాలీవుడ్ హీరోతో ఓ రేంజ్ లో ఇంటిమేట్ సీన్స్ చేస్తుందని న్యూస్ వైరల్ గా మారింది. సమంత ప్రస్తుతం హిందీలో సిటాడెల్ వెబ్ సీరీస్ చేస్తుంది. ఆ సీరీస్ లో సమంత హీరో వరుణ్ ధావన్ తో రొమాన్స్ కు రెడీ చెప్పిందట. హాలీవుడ్ సిటాడెల్ సీరీస్ కు రీమేక్ గా వస్తుండగా అక్కడ ప్రియాంక చోప్రా ఓ రేంజ్ లో హద్దులు దాటేసింది. అఫ్కోర్స్ అమ్మడు అలా రెచ్చిపోవడం కొత్తేమి కాదు. కానీ సమంత అలా చేస్తుందా అన్న డౌట్ ఉంది. బాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం సమంత సిటాడెల్ కోసం ఇంటిమేట్ సీన్స్ కు రెడీ అన్నట్టు రాసుకొచ్చింది. హీరోయిన్ గా తను ఏం చేయాలి ఏం చేయకూడదు అన్నది సమంతకు ఉంటుంది. మరి ఆమె చేస్తున్న పాత్రల మీద మీడియా ఆసక్తి ఏంటో అర్థం కాదు. అయితే తనపై ఇలాంటి వార్తలు రావడం కొత్తేమి కాదని మెంటల్ గా ఫిక్స్ అయిన సమంత తనపై ఎలాంటి న్యూస్ వచ్చినా లైట్ తీసుకుంటుంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేస్తున్న సమంత ఆ సినిమా తర్వాత మరో స్టార్ సినిమా కోసం డిస్కషన్ లో ఉందని తెలుస్తుంది. సమంత చేస్తున్న ఈ సినిమాల పట్ల మీడియా అత్యుత్సాహం ఆమె కెరీర్ కు హెల్ప్ అవుతుందనే చెప్పొచ్చు.

# టీజర్.. తగలబెట్టేసేలా విజయ్ కింగ్‌డమ్

ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. నెక్ట్స్ రానున్న  పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైటిల్ టీజర్ విడుదల కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా కంటెంట్ కు తగ్గట్లే కింగ్‌డమ్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా, కథలోని ఇంటెన్స్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్ చూస్తే, విజయ్ దేవరకొండ ఈసారి తన అభిమానులకు హై వోల్టేజ్ యాక్షన్ డోస్ తో సరికొత్త ఫ్లేవర్ అందించబోతున్నాడు అని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ లో 'అలసట లేని భీకర యుద్ధం.. అలలుగా పారే ఎరుల రక్తం. వలసపోయినా.. అలసిపోయినా.. ఆగిపోనిది ఈ రణం... అంటూ ఒక ప్రాంతానికి సంబంధించిన ఊచకోత అంశాలను చూపించారు. చివరికి ఈ అలజడి ఎవరి కోసం అనే లైన్స్ హైలెట్ అవుతున్నాయి. అలాగే రణభూమిని చీల్చుకుని పుట్టే కొత్త రాజుకోసం.. అని దేవరకొండ క్యారెక్టర్ ను పరిచయం చేశారు. కాలాచక్రాన్ని బద్దలుకొట్టి పునార్జన్మనెత్తిన నాయకుడి కోసం అంటూ కథలో ఏదో న్యూ పాయింట్ ఉన్నట్లు హింట్ ఇచ్చేశారు. తారక్ ఇచ్చిన వాయిస్ ఓవర్ టీజర్ కు పవర్ఫుల్ గా సెట్టయ్యింది. అలాగే విజయ్ దేవరకొండ ఖైదీల మధ్య ఉన్న తీరు, గట్టిగా అరిచే విధానం చూస్తుంటే తెలియని భావోద్వేగాలతో ఆ క్యారెక్టర్ ఉండనున్నట్లు అర్థమవుతుంది. అలాగే చివర్లో ఏమైనా చేస్తా సార్.. మొత్తం తగలబెట్టేస్తా అంటూ హీరో చెప్పిన మాటలు కూడా హై వోల్టేజ్ వైబ్ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో, యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. విజువల్స్ చూస్తుంటే అసలు జెర్సీ సినిమా తీసిన దర్శకుడేనా ఈ సినిమా తీస్తోంది అనేలా డౌట్ రాకుండా ఉండదు. నిర్మాత నాగవంశీ చెప్పినట్లు.. గౌతమ్   తీస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది ఈ సినిమా.. అనేది నిజమయ్యేలా ఉంది. విజువల్ ప్రెజెంట్‌షన్ అద్భుతంగా ఉండటంతో పాటు, ఇందులోని పవర్‌ఫుల్ డైలాగ్స్, విజువల్ ఎఫెక్ట్స్ సినిమా సీరియస్ టోన్‌ను పెంచేశాయి. తమిళంలో సూర్య, హిందీలో రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. ముగ్గురు స్టార్ హీరోలు తమ గొంతుతో టీజర్‌కి స్పెషల్ ఎలివేషన్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్ ట్రీట్మెంట్ టీజర్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లాయి.

టీజర్ విడుదల అనంతరం, సినిమా విడుదల తేదీపై కూడా స్పష్టత వచ్చింది. 2025 మే 30న కింగ్‌డమ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ ప్రకటన వచ్చినప్పటి నుంచి సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన చిత్రం కానుంది. ప్రేక్షకులు కూడా ఈ టీజర్‌ని అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. ఇక సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నారు.





# హీరోయిన్ అప్పుడు.. ఇప్పుడు..!

నందమూరి బాలకృష్ణ హీరోగా సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'ఆదిత్య 369'. 1991 జులై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా అప్పట్లో సెన్సేషన్ క్రియేట్ చేసింది. హాలీవుడ్ కే పరిమితం అయిన సైన్స్ ఫిక్షన్ సబ్జెక్ట్‌ను సింగీతం వారు తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. అంతే కాకుండా ఎవరి ఊహకు సైతం అందని టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌ను చాలా సింపుల్‌గా ప్రేక్షకులకు అర్థం అయ్యేలా సింగీతం రూపొందించారు. అద్భుతమైన కథ, కథనం, సంగీతం, కాస్టింగ్ కారణంగా ఆదిత్య 369 సినిమా క్లాసిక్‌గా నిలిచింది అనడంలో సందేహం లేదు. అద్భుతమైన కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సినిమాకు భారీ లాభాలు దక్కాయి. సినిమా విడుదల అయ్యి మూడు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ టీవీలో చూసేందుకు, ఓటీటీలో స్ట్రీమింగ్ చేసేందుకు ప్రేక్షకులు రెడీగా ఉంటారు. బాలకృష్ణ అభిమానులు మాత్రమే కాకుండా రెగ్యులర్ ప్రేక్షకులు సైతం ఆదిత్య 369 సినిమాను పదుల సార్లు చూసి ఉంటారు. టాలీవుడ్‌లో గొప్ప సినిమాల జాబితా తీస్తే అందులో కచ్చితంగా ఈ సినిమా ఉండాల్సిందే. అలాంటి సినిమాను ఎప్పుడెప్పుడు రిలీజ్ చేస్తారా అంటూ ఫ్యాన్స్‌తో పాటు ఇలాంటి సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు ఈ సినిమా రీ రిలీజ్ కి సిద్ధం అయింది. ఇటీవలే బాలకృష్ణ రీ రిలీజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొని అప్పటి జ్ఞాపకాలను షేర్ చేసుకున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ సినిమా గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఈ సమయంలోనే సినిమాలో హీరోయిన్‌గా నటించిన మోహిని అలియాస్ మహాలక్ష్మి శ్రీనివాసన్ గురించి చర్చ జరుగుతోంది. అప్పట్లో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన మోహిని పెళ్లి చేసుకున్న తర్వాత ఇండస్ట్రీకి దూరం అయింది. తమిళనాడుకు చెందిన ఈమె 1987లో తమిళ్ సినిమాలతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. అయితే 1991లో బాలకృష్ణతో కలిసి నటించిన ఈ సినిమాతో సూపర్ హిట్‌ను సొంతం చేసుకుని సౌత్ ఇండియాలోనే స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తమిళ్, కన్నడం, మలయాళం, తెలుగు సినిమాలతో పాటు ఒక హిందీ సినిమాలోనూ నటించింది. అన్ని సౌత్ ఇండియన్ భాషల్లో కలిపి దాదాపు 100 సినిమాల్లో నటించినట్లు తెలుస్తోంది. 2011లో ఈమె చివరి సారి వెండి తెరపై కనిపించింది. అప్పటి నుంచి సినిమాలకు పూర్తి దూరంగా ఉంటూ వచ్చింది. పెళ్లి చేసుకున్న తర్వాత ఇద్దరు పిల్లలకు తల్లి అయిన మోహిన అమెరికాలో సెటిల్ అయ్యారు. సినిమాల్లో నటించిన సమయంలో సన్నగా నాజూకుగా కనిపించిన మోహిని ఆ తర్వాత కాస్త బరువు పెరిగారు. అయితే ఆమె అందం ఏమాత్రం తగ్గలేదని, అప్పుడు ఎలా అందంగా ఉండేవారో ఇప్పుడు అలాగే కనిపిస్తున్నారు అంటూ కొందరు కామెంట్ చేస్తూ ఉంటారు. ప్రస్తుతం అమెరికాలో మత ప్రచారకురాలిగా వ్యవహరిస్తున్నారు. ఫ్యామిలీతో ఈమె ఉన్న ఫోటోలు అప్పుడప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. ఆదిత్య 369 రీ రిలీజ్ సందర్భంగా ఈమె గురించి మరోసారి చర్చ జరుగుతోంది.

Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.